# నీరుగారుతున్న లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

దీంతో సెంటీనరీకాలనీలో ఉన్న మాంసం దుకాణాల వర్తకులు మాంసం విక్రయాలను యధావిధిగా ప్రధాన రోడ్డు కుడల్లో కొనసాగింస్తున్నారు.

ఉపయోగంలలోకి తీసుకురావాలి: ప్రత్యేకంగా కేటాయించిన లక్షల నిధులతో ప్రత్యేక శ్రద్ధతో లక్షణంగా కార్మికులకు తదితర ప్రాంతంలోని వారికి ఒకే చోట అందుబాటులో ఉండే విధంగా అలాగే అన్ని మాంసం దుకాణాలు ఒకే చోట ఉండటం వల్ల న్యాణమైన మాంసం కార్మికులకు అందడంకు నిర్మించారు. కానీ ఈ మాంసం దుకాణాల సముదాయంను వినియోగంలోకి తీసుకరాకపోవడంతో సముదాయ నిర్మాణం శిధిలా వ్యవస్థలో చేరుతుంది. ఇది నిర్మాణం జరిగి నాలుగేళ్లపై కాలంతో పాటు జీయంలు మారుతున్నారు. అయిన కానీ ఈ సమాదాయంపై ప్రత్యేక చొరవ తీసుకొని వినియోగంలోకి తీసుకురావడం లేదు. ఇప్పటికై సంబంధిత అధికారులు, గుర్తింపు సంఘం నాయకులు ప్రత్యేక చొరవ తీసుకొని మాంసం దుకాణాల సముదాయంకు కానీ లేకా సింగరేణి సంబంధిత ప్రభావిత గ్రామాల్లోని నిరుద్యోగ, కార్మికుల పిల్లలకు కానీ ఈ నిర్మిణం కేటాయింస్తే వివిధ షాపింగ్ మాల్స్ ఏర్పాటు చేసుకొని జీవనోపాధిని పొందడానికి అవకాశం ఏర్పాడుతుందని పలువురు ఈ దిశగా ఉపయోగంలలోకి తీసుకురావాలంటున్నారు.

**ఎందుకు కట్టారు ప్రక్కన ఆర్జీ2లో చూసి నేర్చుకోండి:** సింగరేణి సంస్థ లక్షల నిధులతో నిర్మించిన మాంసం దుకాణాల సముదాయంను ఎందుకు కట్టారని కార్మికుల సంక్షేమంకు ఖర్చు పెట్టాల్సిన ప్రత్యేక నిధులతో కార్మికుల సంక్షేమం కోసం కడితే మాంసం దుకాణాలను అక్కడికి ఎందుకు తరలిచడం లేదని ఆర్జీ3 ఏఐటీయూసీ నాయకులు ఎంఆర్సి ప్రశ్నించారు. పక్కనున్న ఆర్జీ2లోని మాంసం దుకాణాల సముదాయంను చూసి నేర్చుకోవాలని హితుపలికారు. మటన్, చికెన్ దుకాణాలు ప్రధాన రోడ్డుపై ఉండటం వల్ల నిత్యం పందుల సంచారం పెరుగుతుందని. ఈ క్రమంలో కాలనీలో ఉన్న మటన్, చికెన్ షాపులను ఒకే దగ్గరికి చేర్చడం వల్ల పందుల సంచారం తగ్గడంతో పాటు, వ్యాపారులకు, మటన్, చికెన్ అమ్మకాదారులకు, కొనుగోలు కార్మికులకు ఒకే చోట ఉండటం మంచి సౌకర్యాంగా ఉంటుందన్నారు. ఈ దిశగా అధికారులు చర్యలు తీసుకొని లక్షల నిధులతో నిర్మించిన సముదాయంను వినియోగంలోకి తీసుకురావాలని ఆర్జీ3 ఏఐటీయూసీ నాయకులు (మందల రాంచంద్రారెడ్డి.) ఎంఆర్సి రెడ్డి డిమాండ్ చేశారు.





# ఆసరా ఆశలు ఆవిరి

మొదటి పేజీ తరువాయి...

పింఛన్ పొందేందుకు ఆరోగ్యం సహకరించకపోయినప్పటికి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ, మీసేవల చుట్టూ ప్రదిక్షిణలు చేసి, తీరా ఆసరా పింఛన్ మంజూరు చేసుకుంటే,పింఛన్ డబ్బులు తీసుకునే సమయానికి నిరాశే మిగిల్చారు. ఎన్నో రోజులుగా ఆసరా పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వృద్ధుల ఆశలు ఆవిరి అయ్యాయి. కోనరావుపేట మండలంలో కొత్తగా పింఛన్‌లు 1500లు మంజూరు కాగా, అందులో చనిపోయిన వారివి 107, అనర్హులుగా 75 గుర్తించినవి ఉన్నాయి.కేవలం 1318 మందికి మాత్రమే పింఛన్‌లు మంజూరు చేశారు. పాత పింఛన్లు మండలంలో వృద్ధాప్య పింఛనులు రూ.2016 చొప్పున 2951 మందికి, వికలాంగుల పింఛన్లు రూ.3016 చొప్పున 1023 మందికి,వితంతు పింఛనులు రూ.2016 చొప్పున 1930 మందికి, చేనేత కార్మికులకు పింఛనులు రూ.2016 చొప్పున 71 మందికి, గీతా కార్మికులకు రూ.2016 చొప్పున 204 మందికి, ఒంటరి మహిళలకు పింఛనులు రూ.2016 చొప్పున 88 మందికి, బీడి కార్మికుల పింఛనులు రూ. 2016 చొప్పున 3226 మందికి అందజేస్తున్నారు. మండలంలో మొత్తం 9688 మంది ఆసరా పింఛన్‌దారులకు రూ.2,05,54,008లు ప్రతి నెల వారి ఖాతాల్లో జమా అవుతున్నాయి. కాగా 2018 మంది సార్వత్రిక ఎన్నికల ముందుకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం 57 ఏళ్లు నిండిన వారికి వృద్ధాప్య పింఛనులు ఇచ్చేందుకు లబ్ధిదారులను గుర్తించింది. కాగా మండలంలో ఎంతో అర్భాటంగా ఆసరా కార్డులను పంపిణీ చేసినప్పటికి, అనర్హులుగా గుర్తించిన వారికి కార్లు,భారీ వాహనాలు,విలువ గల ప్లాట్లు భూములు రిజిస్టేషన్ ఉన్నాయని కుంటి సాకులు చెబుతున్నారు. తమకు పింఛన్ మంజూరైందని ఎంతో ఆశతో ఉన్న వృద్ధులకు ఒక్కసారిగా పింఛన్ డబ్బులు రాకపోవడంతో తిరిగి ఆఫీస్‌ల చుట్టూ, ప్రజా ప్రతినిధులు చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. పింఛన్ రద్దు చేసిన వారికి ఇలాంటి విషయాలు చెప్పడంతో అలాంటివి లేవని, తమకు ఏమి సంబంధం లేదని ఎంత చెప్పిన పట్టించుకునే వారే కరువయ్యారు. ప్రభుత్వ ఖజానా మీద భారం పడకుండానే రాష్టం నుంచే ఇలాంటి కుంటి షాకులు చెబుతూ పింఛన్‌లను తొలగిస్తున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. రద్దు చేసిన ఫించన్‌లకు తిరిగి సర్వే చేసి, అందులో అర్హులు ఉన్నవారికి తిరిగి పింఛన్ అందించేలా ఇప్పటి వరకు ఎలాంటి ఆప్షన్‌లు ఇవ్వడం లేదని అధికారులు చెబుతున్నారు.కావాలనే కొన్ని పింఛన్‌లు ఉద్దేశ పూర్వకంగా తొలగిస్తున్నారని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మూడేళ్లుగా ఎదురు చూసిన పింఛన్‌ల కోసం ఎదురుచూస్తున్న పండుటాకుల ఆశలు ఆవిరి కాకుండా తిరిగి సమగ్ర విచారణ చేసి అర్హులందరికి పింఛన్లు అందజేయాలని ఉన్నతాధికారులను కోరుతున్నారు.





# మాట నిలబెట్టుకోవడం కేసీఆర్ విఫలం



మొదటి పేజీ తరువాయి...

ప్రజాప్రస్థానం పాదయాత్రలో భాగంగా స్థానిక కొత్త బసా ్టండ్ వద్ద వైఎస్సార్ తెలంగాణ పార్టీ భారీ బహిరంగ సభ ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోరుట్ల నియోకవర్గానికి ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావులు మోసం చేశారన్నారు. ముత్యంపేట షుగర్‌ఫ్యాక్టరీ వంద రోజుల్లో తెరిపిస్తామని చెప్పిన హామీ ఏమైందన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెలంగాణ వచ్చాక ప్రభుత్వం నడుపుతుందని తెలుపారని, బంగారు తెలంగాణలో ఫ్యాక్టరీ మూతపడుతుంటే కళ్లప్పగించి చూస్తున్నారన్నారు. 49శాతం సర్కార్ వాట ఉన్న తెరవడానికి కేసీఆర్‌కి చేతకావడం లేదని, వైఎస్సార్ బ్రతికి ఉంటే నిజాం షుగర్ ఫ్యాక్టరీ ప్రభుత్వపరమయ్యేదన్నారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఎస్సారెస్పీ వరద కాలువకు భారీగా నిధులు మంజూరీ చేశారని, ఎస్సారెస్పీ లైనింగ్ పనులు మరమత్తులు చేసి దాదాపు 80వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరిగిందని, ఎస్సీరెప్పీ వరద కాల్వ ద్వారా ఈ నియోజకవర్గంలో గ్రౌండ్ వాటర్ పెరిగిందన్నారు. వైఎస్సార్ కోరుట్ల నియోజకవర్గానికి వెటర్నరీ కళాశాల, ఐటీఐ కళాశాలు, ప్రభుత్వ భవనాలు కల్పించారన్నారు. పట్టణంలో 30వార్డులో సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ పెట్టించారన్నారు. వైఎస్సార్ నగరబాటకు కోరుట్లకు వచ్చారని, త్రాగునీటి సమస్య ఉందని ఫిల్టర్‌బెడ్ కటి ్టంచారని, ఈ ఫిల్టర్‌బెడ్ ఈ రోజుకు వైఎస్సార్‌కు పేరు వస్తుందని ప్రారంభం చేయలేదన్నారు. వైఎస్సార్ హాయంలో పసుపు పచ్చ బంగారం అయ్యిదని, 22వేల వరకు ధర పలికితే ఇప్పుడు 5వేలకు పలకడం లేదన్నారు. స్థానిక ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు ఎన్నికల్లో గెలిచాకా వంద రోజుల్లో షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని హామి ఇచ్చారని, లేని పక్షంలో, ఆ గేట్‌కు ఉరి వేసుకుంటానన్నారన్నారు. మునుగోడులో ఓటు కోసం సింపతీ అనే సినిమాకు కేసీఆర్ తెరలేపారని, సస్పెన్స్ థ్రిల్లర్‌లా ఉంది ఈ సినిమాయని, టీఆర్ఎస్ ఎమె ్మల్యేలను బీజేపీ కొనాలని చూసిందట, రోజుకో ట్విస్ట్ ఇస్తున్నారన్నారు. సీబీఐను రాష్ట్రంలో అడుగు పెట్టడానికి వీలు లేకుండా రహస్య జీఓ బయటకు వచ్చిందని, అసలు జీఓ ఒకటి ఉందని ప్రజలకు కూడా తెలిదన్నారు. దొంగలు కాబట్టే సీబీఐను వద్దని బుజాలు తడుము కుంటున్నారని, మంచోళ్లు అయితే సీబీఐ వస్తే ఏంటని ప్రశ్నించారు. 16వేల కోట్ల మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని 4లక్షల కోట్ల అప్పుల కుప్ప చేశారన్నారు. కాళేశ్వరం పేరు చెప్పి రూ. 70కోట్లు కాజేశారని, మెగా కంపెనీకి అన్ని ప్రాజెక్టులు ఇచ్చి వాటాలు తిన్నారన్నారు. కేసీఆర్ అమలు చేసిన ప్రతి పథకాన్ని అద్భుతంగా అమలు చేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌టీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నమోదైన పెండింగ్ కేసులు సకాలంలో పరిష్కరించాలి

**వరంగల్ క్రైం అక్టోబర్30 ప్రభాతవార్త:** పెండింగ్‌లో ఉన్న కేసులలను త్వరగా పరిష్కరించాలని వరంగల్ పోలీస్ కమీషనర్ అధికారులకు పిలుపునిచ్చారు. నెలవారి నేర సమీక్షా సమావేశంలో బాగంగా వరంగల్ పోలీస్ కమీషనర్ గత రాత్రి వెస్ట్ ఈస్ట్ జోన్ల అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహించారు. ఈ సమావుశంలో వెస్ట్ ఈస్ట్ జోన్ పరిధిలో నమోదైన కుపుల ప్రస్తుత స్థితి గతులు నిదింతుల ఆరెస్ట్, కుసుల దర్యాప్తు, రికవరీ, కోర్టులో పెండింగ్ ఉన్న కుసులు వాటి స్థితి గతులపై కేసుల వారీగా అధికారులను అడిగి తెలుసుకుర్నారు. ఈ సందర్బంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ఈ రేండు జోన్ల పరిధిలో వున్న హైవేలపై ముమ్మరం పెట్రోలింగ్ నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాల న్విరణకై తగు ముందస్తూ చర్యలు తీసుకోవడంతో పాటు, అధికారులు రోడ్డుప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి రోడ్డు ప్రమాదాల కట్టడికి చర్యలు తీసుకోవాలి. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు స్టేషన్ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీంచాలి ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలి. పెండింగ్‌లో వున్న మిస్సింగ్ కేసులకు పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాల్సివుంటుందని మిస్సింగ్ కేసుల్లోని వ్యక్తుల ఆచూకి కనుగొని వారిని వారి తల్లిదండ్రులకు అప్పగించాలని అన్నారు. కేసులు దర్యాప్తు చేసే సమయంలో అధికారులు ఎస్.ఓ.పిని అనుసరించాలని నేరస్థుల నేరాలను కోర్టులో నిరూపించే విధంగా తగు సాక్ష్యాధారలను కోర్టుకు సమర్పించడంలో అధికారుల శ్రద్ధ కనబర్చాలని, నేరాలను కట్టడి చేయడంతో పాటు నేరాస్థులను గుర్తించడంలో కీలకంగా నిలుస్తున్న సిసి కెమెరాల ఏర్పాటుపై ఆవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో డిసిపిలు వెంకటలక్ష్మి, సీతారాం, ఎసిపిలు, నరేష్ కుమార్, శివరామయ్యా, సంపత్ రావు, రఘుచందర్, దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రావుతో పాటు వరంగల్ పోలీస్ కమీషనరేట్ అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో జనగామ కవులు

**జనగామ, అక్టోబరు 30, ప్రభాతవార్త:** శ్రీశ్రీకళావేదిక యాదాద్రి జిల్లా శాఖ ఆధ్వర్యంలో యాదాద్రిలో ఆదివారం జరిగిన యాదాద్రి కవితోత్సవం జాతీయ శతాధిక కవిసమ్మేళనం జనగామ నుంచి కవులు పాల్గొని కవితగానం చేశారు. శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ కత్తి మండప్రతాప్ నిర్వహణ సారథ్యంలో కొనసాగిన కవి సమ్మేళనంలో అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి కొట్టె శ్రీలత, ప్రచార కార్యదర్శి జి.కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెట్లోజు సోమేశ్వరచారి, సహాయ కార్యదర్శి అయిలా సోమనర్సింహాచారి, ఉపాధ్యక్షుడు చిలుమోజు సాయికిరణ్, గౌరవ సభ్యులు డాక్టర్ వేముల సదానందం పాల్గొన్నారు.

## నేటి భవన నిర్మాణ కార్మికుల బైక్ ర్యాలీని జయప్రదం చేయండి

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, డిమాండ్ల సాధన లక్ష్యంగా సోమవారం భవన నిర్మాణ కార్మికుల మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ శాఖ మండల అధ్యక్షులు గుంపుల రవి పిలుపునిచ్చారు మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమవారం మండలతంలోని జూలపల్లి, రొంపికుంట గ్రామాలలో మండలత కేంద్రంలోని భవన నిర్మాణ కార్మికుల బైక్ ర్యాలీ ఉంటుందని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కలెక్టర్‌కు తమ సమస్యలు, డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించడం జరుగుతుందని చెప్పారు. మండలంలోని భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు అందె కొమురయ్య, దాసరి లింగయ్య, అనవేన సదయ్య, కుంభం లక్ష్మినారాయణ, తాళ్ల దుర్గయ్య, టెక్కం సత్యం తదితరులున్నారు.

## రైతుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ విన్నపం

రామగిరి, అక్టోబర్30, ప్రభాతవార్త



మండలంలోని కల్వచర్ల గ్రామంలోని రైతుల సమస్యలు పరిష్కరించాలని సర్పంచ్ గంట పద్మ జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణకు విన్నవించారని ఆదివారం తెలిపారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని అన్ని గ్రామల్లోకెల్లా కల్వచర్ల గ్రామంలో పెద్ద గ్రామా పంచాయితీ అని. నాలుగు వేల ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నదని, ఈ గ్రామ పంచాయితీలో ప్రతి సంవత్సరం రైతుల పంట వరి కొనుగోలు సమయంలో ఇబ్బందులు కలుగుతున్నాయని విన్నవించారు. అదే విధంగా రైతులకు పంటల వరి అమ్మకం సమయంలో సహకార సంఘంను ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు సర్పంచ్ విన్నవించారు దీంతో కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇవ్వడం జరిగిందని తెలిపారు. అమె వేంట పలువురు నాయకులున్నారు.

## కార్మిక వర్గ, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతిఘటిద్దాం

గోదావరిఖని, ప్రభాతవార్త.

కార్మిక వర్గ, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతిఘటిద్దాం ఐఎఫ్‌టియు నాయకులు పిలుపునిచ్చాఉ. గోదావరిఖనిలోని ప్రెస్‌క్లబ్‌లో ఐఎఫ్‌టియు జిల్లా మహాసభ ఆదివారం జరిగింది. సభకు జిల్లా అధ్యక్షులు కె.విశ్వనాథ్ అధ్యక్షత వహించారు. ముందుగా ఆయన ఐఎఫ్‌టియు జెండాను ఆవిష్కరించారు. అనంతరం హాల్‌లో అమరవీరుల సంతాప తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఏలేశ్వరం వెంకటేశ్వర్లు, ఎం.శ్రీనివాస్, ఆరెల్లి క్రిష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు



రామక్రిష్ణ, రాజేందర్, గుండేటి మల్లేష్, పి.స్వామి, ప్రసాద్, మేకల రామన్న, రమేష్, సంపత్, ఉప్పులేటి మురళీ, దుర్గం శంకర్, గుండు రాజన్న, పిఓడబ్ల్యూ నాయకురాలు తిరుమల, దాదాపు 100 మందితో ఈ మహాసభ జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

### - మరోకరికి గాయాలు

హుజూరాబాద్, ప్రభాతవార్త :





హుజూరాబాద్ పట్టణ శివారులోని కెసి క్యాంపు కెనాల్ వద్ద వరంగల్ - కరీంనగర్ జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరోకరికి గాయాలు అయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జయశంకర్ జిల్లా మొగుళ్ళపల్లి మండలం పోతుగల్లు గ్రామానికి చెందిన మహమ్మద్ అమీన (28) తన భర్త రఫీతో కలిసి ద్విచక్ర వాహనంపై హుజూరాబాద్‌లోని గురుకుల పాఠశాలలో చదువుతున్న తన కూతుర్ని చూడడానికి వచ్చి తిరిగి వెళ్తుండగా వెనుక నుండి ఎపి16టిఎక్స్5823 నెంబర్ గల లారీ ఢీకొనడంతో అమీన అక్కడిక్కడే మృతి చెందగా భర్త రఫీకి గాయాలు కాగా 108 వాహనంలో హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## వివాదానికి తెరలేపిన అక్రమ ఇసుక తరలింపు

### - సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు

### - పట్టుకున్న వాహనాలు ఏమైనట్లు?

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండల కేంద్రం నుండి మోత్కురావుపేట గ్రామానికి వెళ్లే రహదారి పెద్ద వాగు ఒర్రె ప్రాంతంలో శనివారం రాత్రి ఓ ప్రజాప్రతినిధి భర్త జేసిబి వాహనం ఏర్పాటు చేసి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోగా అక్రమ ఇసుక వ్యవహారం వివాదానికి తెరలేపింది. ప్రజాప్రతినిధి భర్త జేసీబీ వాహనాన్ని ఏర్పాటు చేసి ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తుండగా పోలీసు సిబ ్బంది సంఘటన స్థలానికి చేరుకొని వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించాలని కోరగా అక్కడే వివాదం జరిగినట్లు తెలిసింది. దీంతో వాహనాలను పోలీసులు వదిలిపెట్టినట్లు సమాచారం. ఈ విషయమైన చందుర్తి ఎస్ఐ రమేష్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా అక్రమంగా ఇసుక తరలించిన మాట వాస్తవమేనని ఇసుక రవాణాకు వాడిన జేసీబీ, ట్రాక్టర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. ఏది ఏమైనా అక్రమ ఇసుక రవాణా వ్యవహారం చందుర్తి మండల కేంద్రంలో సంచలనం సృష్టించింది.

## భార్యను హత్య చేసిన భర్త

### మృతదేహాన్ని కెనాల్‌లో పడేసిన దుండగులు

### పోలీసుల అదుపులో నిందితుడు

కోరుట్ల, ప్రభాతవార్త

కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన యెఖీన్‌పూర్ గ్రామంలో భార్యను హత్య చేసిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం యెఖీన్‌పూర్ చెందిన చంద్రమోహన్ అనే వ్యక్తి తాగిన మైకంలో భార్య గంగరాజు (40)ను ఇంటో రోకలిబండతో దాడి చేసి హత్య చేశాడు. మృతదేహాన్ని సంచిలో మూటకట్టి ఆటోలో చెత్త అని డ్రైవర్‌తో చెప్పి గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్‌లో పడవేశారు. ఎస్సారెస్పీ అధికారులకు పోలీసులు సమాచారం అందిం చడంతో కెనాల్ నీటి ప్రవాహాన్ని నిలిపివేయగా, మృత దేహం కోసం వెతుకున్నారు. పోలీసుల అదుపులో నిందితుడున్నట్లు సమా చారం. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారన్నారు.



## నేరాలు-దారుణాలు



## ఆటో బోల్తా, పలువురికి గాయాలు

వేములవాడరూరల్, ప్రభాతవార్త :



ప్యాసింజర్ ఆటో అదుపు తప్పి బోల్తాపడిన ఘటనలో పలువురికి గాయాలైన సంఘటన వేములవాడ రూరల్ మండలం నాగాయ్యపల్లి గ్రామ శివారులోని రైతు వేదిక వద్ద ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కోరుట్లకు చెందిన సాయికృష్ణ, కుటుంబ సభ్యులతో కలిసి స్టీల్ సామాగ్రిని అమ్ముటకు వేములవాడకు వెళ్తున్న క్రమంలో మార్గ మధ్యలో నాగాయపల్లి గ్రామ శివారులో ఆటో అదుపుతప్పి చెట్ల పొదల్లోకి చొచ్చుకుపోయింది. స్థానికులు గమనించి 108కి సమాచారం అందించారు. క్షతగాత్రులను ప్రాథమిక చికిత్స నిమిత్తం వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## తాటిచెట్టుపై నుండి పడి గాయపడ్డ గీత కార్మికుడు మృతి

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన కొండ రాజశేఖర్‌గౌడ్(32) అనే గీతా కార్మికుడు గత సంవత్సరం తాటిచెట్టుపై నుండి పడి తలకు గాయాలై కోమాలోకి వెళ్లాడు. తలకు మెరుగైన ఆపరేషన్ చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. సంవత్సరకాలం నుండి రాజశేఖర్ మంచానికే పరిమితమై జీవచ్ఛవంలా ఉన్నాడు. మృతుడికి భార్య మాధవి ఇద్దరు చిన్నారి కూతుళ్ళు ఉన్నారు. మృతిచెందిన గీతా కార్మిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిగురుమామిడి ట్రాన్స్‌కో ఏఈ

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల కేంద్రంలో విద్యుత్ శాఖ ట్రాన్స్‌కో ఏఈ గా పనిచేస్తున్న కజ్జం శ్రీనివాస్ శనివారం రోజున విధులు ముగించుకుని తన ద్విచక్రవాహనం పై చిగురుమామిడి నుండి కరీంనగర్‌కు బయల్దేరి వెళ్తుండగా రామకృష్ణ కాలనీ సమీపంనకు చేరుకోగానే గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఏఈ శ్రీనివాస్ రోడ్డు మీద ఎగిరిపడడంతో తలకు తీవ్ర గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు. 108 వాహన సాయంతో కరీంనగర్‌లోని అపోలోరీచ్ ఆస్పత్రిలో అడ్మిట్ చేసినట్లుగా తెలిసింది. తలకు బలమైన గాయాలు కావడం వలన మెరుగైన చికిత్స నిమిత్తం డాక్టర్లు ఏఈ తలకు ఆపరేషన్ చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రస్తుతానికి ప్రాణాపాయం తప్పిందని, వెంటిలేషన్‌పై శ్వాస తీసుకుంటున్నట్లు తెలిపారు. వీరి ఆరోగ్యం నయం కావాలని విద్యుత్ సబ్‌స్టేషన్ సిబ్బంది కోరుకుంటున్నారు.

## బీర్‌పూర్‌లో యువకుడి ఆత్మహత్య

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం లోని కొల్వాయి గ్రామానికి చెందిన గొల్లపల్లి రాజేంధర్(36) ఆదివారం ఆత్మహత్య చేసుకున్నాడు. రాజేంధర్‌కు భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. మృతుడు గత 4 రోజుల క్రితం విదేశాల నుండి వచ్చినట్లు తల్లి నర్సవ్వ పోలీ సులకు తెలపగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బీర్‌పూర్ ఎస్సై అజయ్ తెలియజేశారు.



# గుట్టుగా తెచ్చి గుట్టలుగా పోస్తున్నారు..!

**- దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న ప్రజలు**

సిరిసిల్ల, ప్రభాతవార్త :

సిరిసిల్ల పట్టణం పురపాలక సంఘం స్వచ్ఛతలో అవార్డుల మీద అవార్డులు తీసు కుంటుంది. పరిసరాల పరిశుభ్రతపై అధికారులు ప్రజాప్రతినిధులు అవగాహన కల్పిస్తున్నా కొందరిలో మార్పు రావడం లేదు. సిరిసిల్ల పట్టణంలో ప్రధాన రహదారుల పక్కన యథేచ్ఛగా గుట్టుగా తెచ్చి గుట్టలుగా పోస్తున్నారు. రథం గుడి చుట్టుపక్కల మూడవ వార్డుల అనుసంధానంగా ప్రధాన కూడళ్ళతో ఉంటుంది. హనుమాన్ టెంపుల్ గల్లీ నుండి 16వ వార్డు కొందరు వ్యక్తులు తెచ్చి 28వ వార్డులో రోడ్డుపైన చెత్తను గుట్టలుగా పోస్తున్నారు. పెద్ద బజార్ నుండి రెడ్డి వాడకు వెళ్ళే రహదారిలో రోడ్డుకు



ఇరువైపులా 27వ వార్డు నుండి సందుల్లో ఉండే ప్రజలు చెత్తను తెచ్చి రోడ్డుపై వేస్తున్నారు. ఇలా పవిత్ర దేవాలయం చుట్టుపక్కల చెత్తా చెదారం పేరుకుపోతుంది. రహదారుల పక్కన వ్యర్థాలు గుట్టలుగా పేరి దుర్వాసనతో ఆ రోడ్డు వెంట అంబేద్కర్ నగర్, రెడ్డివాడ, పోచమ్మ వీధి, ప్రజలు, పాదాచారులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. అపరిశుభ్రతతో రోగాల బారిన పడుతు న్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలకు తడిసిన దుర్వాసన వెద జల్లుతుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక కాలనీలో దోమల నివారణకు మొక్కుబడిగా ఫాగింగ్ చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. సమస్యలపై కాలనీవాసులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని చెబుతున్నారు. రాత్రి సమయంలో కొంతమంది ఇంట్లో మిగిలిన వ్యర్థాలు, కూరగాయలు, పాడైన పనికిరాని దుస్తులు, చెత్తను రోడ్డుపక్కన పారేస్తున్నా చర్యలు కరువయ్యాయని విమర్శిస్తున్నారు.

## జోడో యాత్రకు తరలిన నాయకులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా నాంపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఇంచార్జ్‌గా వ్యవహరిస్తున్న కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ చేపడుతున్న జోడో యాత్రకి 50బస్సుల్లో కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పలు మార్పులు రావాలని పేదోడు ధైర్యంగా బ్రతకాలని, పేద ప్రజలకు మంచి జరగాలనే చేస్తున్న పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ కంచుకోట ఎంతో మంది పోరాటయోధులు జన్మించిన నేల నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం నుండి జోడో యాత్రకు వెళ్లడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జువ్వాడి కృష్ణారావు, ఎల్లాల జలపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువకుని రక్తదానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



మేడిపల్లి మండలం లింగపేట్ గ్రామానికి చెందిన రాధ అనే యువతి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరింది. ఆమెను పరీక్షించిన వైద్యులు ఏ-పాజిటివ్ రెండు యూనిట్ల రక్తం అవస రమని తెలిపారు. స్పందించిన వెగ్యారపు అభిషేక్ 11వ సారి, జుంబర్తి రాంగోపాల్ 21వ సారి రక్తదానం చేసి ఆదుకున్నారు. రక్తదానం చేసిన యువకులను ఆస్పత్రి వైద్యులు, సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు, రోగి బంధువులు రక్తదానం చేసి ఆదుకున్నారు.

## నేడు లింగంపేటలో సివిల్ రైట్స్ డే

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో సోమవారం పౌర హక్కుల దినోత్సవం(సివిల్ రైట్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చందుర్తి తహసీల్దార్ మజీద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయంతం చేయాలన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త



జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కేరళ హైస్కూల్‌లో నర్సరీ నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఆలెబ్ండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ.బారీ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో చదివే విద్యార్థులకు పోషకాహార లోపం వల్ల కలిగే నష్టాలు శారీరక అభివృద్ధి జరుగాలంటే పిల్లలంతా ఆరోగ్యంగా ఉండాలని, తీసుకున్న ఆహారం శరీరానికి శక్తిని ఇవ్వాలంటే పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సెలీనాబారీ, ఎఎన్ఎంలు బాలమణి, రాజేశ్వరి, ఆశావర్కర్ కావేరి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు భూమిపూజ

ప్రభాతవార్త,గంగాధర..



ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల కళ నెవేర్చేందుకు చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ స్థలాలు కెటాయించడానికి స్థల పరిశీలన చేసి ఆదివారం భూమి పూజ చేశారు. ప్రభుత్వ సూచనల మేరకు నిబంధ నలు పాటిస్తు జర్నలిస్టులకు స్థలం కెటాయించడం జరుగు తుందన్నారు. అక్రిడిటేషన్ కార్డు కలిగిన ప్రతి జర్నలిస్టుకు స్థలం కెటాయిస్థామని హామి ఇచ్చారు. త్వరలోనే సర్వే చేయించి స్థలాలకు పట్టాలు ఇస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మధురానగర్ సర్పంచ్ వేముల లావణ్య అంజి,కొండగట్టు ఆలయకమిటి డైరెక్టర్ పుల్కం నర్సయ్య,సింగిల్ విండోచైర్మన్ దూలం బాలగౌడ్ గ్రామాల ప్రజా ప్రతినిధులు,పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రభాతవార్త,గంగాధర..

గంగాధర మండలంలోని చర్లపల్లి(ఎన్),చర్లపల్లి (ఆర్) గ్రామాలలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆదేశాల ప్రకారంగా సింగిల్‌విండో చైర్మన్ దూలం బాలగౌడ్ ,కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ పుల్కం నర్సయ్య ఆదర్వర్యంలో ప్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ప్రారంభించారు .గ్రామాలలోని రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో వైస్‌చైర్మన్ వేముల బాస్కర్, పుల్కం గంగన్న,అట్ల రాజిరెడ్డి,సర్పంచ్‌లు పానుగంటి లక్ష్మినారాయణ,ఆముదాల వెంకటమ్మ,పొట్టాల కనుకయ్య, డైరెక్టర్లు మామిడి అఖిల్,పెంచాల చందూ,ఆముదాల రమణారెడ్డి, రేండ్ల



శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

## వైయస్ షర్మిల పాదయాత్రను విజయవంతం చేయండి

**- వైయస్ఆర్ టిపి నియోజకవర్గ ఇంచార్జి ఎర్రం నర్సయ్య**

రుద్రంగి, ప్రభాతవార్త :

వైయస్ఆర్ టిపి వ్యవస్థాపక అధ్యక్షురాలు వైయస్ షర్మిల చేపట్టిన పాదయాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రం నర్సయ్య పిలుపునిచ్చారు. రుద్రంగి మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్‌రెడ్డి బాటలో నడుస్తూ ప్రజాసేవే ధ్యేయంగా ముందుకు సాగుతున్న వైయస్ఆర్ టిపి అధ్యక్షురాలు షర్మిల చేపట్టిన పాదయాత్రకు పెద్ద ఎత్తున మహిళలు, యువకులు నియోజకవర్గ ప్రజలు మద్దతు పలికి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని కథలాపూర్, మేడిపల్లి మండలాల్లో షర్మిల పాదయాత్ర ఆది, సోమవారం రోజు ఉంటుందని పేర్కొన్నారు. సోమవారం భీమవరంలో జరిగే పాదయాత్రకు సుమారు 2 వేల మందిని తరలించేందుకు ఇప్పటికే ప్రణాళిక రూపొందించినట్లు ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్ర అభివృద్ధి వైయస్ఆర్ టిపితోనే సాధ్యమని పేర్కొన్నారు.

## మునుగోడులో టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయం

చందుర్తి, ప్రభాతవార్త:



మునుగోడులో జరుగుతున్న ఉప ఎన్నికల్లో తెరాస పార్టీ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని చందుర్తి మండల తెరాస పార్టీ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య అన్నారు. కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు ఆదేశాల మేరకు ఐదురోజులుగా మునుగోడు నియోజకవర్గంలోని గట్టుప్పల్ మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిని ప్రజలు గుర్తించారని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నుంచి రాజగోపాల్‌రెడ్డి 18 వేల కోట్ల కాంట్రాక్టు పొంది ఒప్పందం ప్రకారం తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశాడని విమర్శించారు. మునుగోడు ప్రజలు రాజగోపాల్‌రెడ్డికి తగిన గుణపాఠం చెబుతారన్నారు.

## రాజన్న సేవలో సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు

వేములవాడ, ప్రభాతార్త :




వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని హన్మకొండ మల్టీజోన్-1 సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు డిఎస్ జగన్ ఆదివారం దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకున్న వారు స్వామివారికి కోడెమొక్కు చెల్లించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించి స్వామివారి తీర్థప్రసాదం, చిత్రపటం అందజేశారు. అనంతరం ఆర్‌జెడి డిఎస్ జగన్ కుటుంబ సభ్యులతో కలిసి బద్దిపోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు.

జగిత్యాల వార్త

# 7న మాదిగల అలయ్-బలయ్‌ను సక్సెస్ చేయండి



హాల్లో నవంబర్ 7న మాదిగల అలయ్-బలయ్ జరుగుతుందని అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దుబ్బయ్య కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఎసి నాయకులు మహేష్, రాజేంధర్, రాకేష్, అనిల్, విజయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్,మాదిగ జేఎసి వ్యవస్థాపకులు డా.పిడమర్తి రవి అధ్యక్షతన నవంబర్ 07న హైదరాబాద్‌లో జరిగే మాదిగల అలయ్-బలయ్‌ను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మెడపట్ల దుబ్బయ్య కోరారు.ఆదివారం జడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్‌తో పోస్టర్ ఆవిష్కరణ అనంతరం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా దుబ్బయ్య మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలోని నాన్ టీచింగ్ హోమ్ ఫంక్షన్ హాల్లో నవంబర్ 7న మాదిగల అలయ్-బలయ్ జరుగుతుందని అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దుబ్బయ్య కోరారు.ఈ కార్యక్రమంలో మాదిగ జేఎసి నాయకులు మహేష్, రాజేంధర్, రాకేష్, అనిల్, విజయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కేశనపల్లిలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం

ముత్తారం, ప్రభాతవార్త.
ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో నేడు పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తహశీల్దార్ ఆర్.పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాల నివారణ కోసం ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతి నెల చివరి తేదీన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ సంఘాల, దళిత సంఘాల నాయకులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు.

## నవంబర్ 4న ముత్తారం మండల సర్వసభ్య సమావేశం

ముత్తారం, ప్రభాతవార్త.
నవంబర్ 4న ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ అధ్యక్షతన ఉదయం 11.30గంటలకు సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పలు శాఖల అధికారులు సకాలంలో హాజరై సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలతం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన అల్లం శ్రీకాంత్, కటకం ఉమారాణి ఇటీవల అనారోగ్యానికి గురి కాగా ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను ఆదివారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు బాధితులకు చెక్కులను అందించారు. గ్రామానికి చెందిన అల్లం శ్రీకాంత్‌కు 48వేల రూపాయల చెక్, కటకం ఉమారాణికి 15వేల రూపాయల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లం కుమారస్వామి, కొలిపాక శంకర్,బగ్గని శ్రీనివాస్, కన్నం సత్యనారాయణ, పన్నాల సురేష్, రాఘవాచారి, దొమ్మటి రాజేందర్, పందుల రాజు, అల్లం నరేష్, పర్శ ఓదెలు తదితరులున్నారు.

## అభివృద్ధిని చూసి టిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

**- జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**

జమ్మికుంట, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మద్ధతుగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సిఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని ఆదరించి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి, పాతకాల రమేష్, పొనగంటి సంపత్, పర్లపల్లి రమేష్, భోగం వెంకటేష్, పంజాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మండల టెంట్ హౌస్ కమిటీ ఎన్నిక

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ఆదివారం రోజున మండల శ్రీముత్యాల పోచమ్మ,నల్ల పోచమ్మ మండల డెకరేషన్,టెంట్ హౌస్ యజమానుల సంఘం అధ్యక్షుడిగా మూల శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యాక్షుడు గాలపల్లి వెంకన్న,దానపెల్లి పోషరాజం,కార్యదర్శి చట్ట శ్రీనివాస్,కోశాధికారి మేడిపల్లి మధుసూధన్,సలహాదారులుగా జిల్లా మహేంధర్,బండారి మహేష్,సభ్యులుగా బొమ్మిడి రమేష్,గోలి రాజశేఖర్,దొనకొండ లక్ష్మిరాజంలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## గల్ఫ్ సేవా సమితి ఆర్థిక సహాయం

బుగ్గారం,ప్రభాతవార్త :



గత కొన్ని రోజుల క్రితం బతుకమ్మ పండుగ రోజు పూలకోసం చెరువుకు వెళ్లి చెరువులో మునిగిన నిరుపేద కుటుంబానికి చెందిన కస్తూరి రవి మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గల్ఫ్ సేవా సమితి సభ్యులు ముందుకు వచ్చి రూ.25 వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వారి కుటుంబానికి సహాయం అందిస్తామని మాట ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న గల్ఫ్ సేవా సమితి సభ్యులు బత్తిని మహేష్,కొడిమ్యాల రాజేష్,జక్కుల అమరేంధర్,జోగినిపెల్లి సురేంధర్,దుస మహేష్,జంగ బాలయ్య,ఎడ్లవ శేఖర్,బొంతల శ్రీనివాస్,కొడిమ్యాల గంగాధర్ ఉన్నారు.

## లైన్‌మెన్ కుటుంబాన్ని పరామర్శించిన మండల కో-ఆప్షన్ సభ్యులు

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో లైన్‌మెన్‌గా పనిచేస్తున్న బొడ్డు శంకర్ గారి భార్య,కూతురు వెల్గటూర్ మండలంలోని కిషన్‌రావుపేట మెయిన్‌రోడ్ సమీపంలో జరిగిన కారు,ఆటో ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న బొడ్డు శంకర్ భార్య,కూతరు చనిపోవడంతో ఆదివారం వారి సొంత గ్రామమైన సంకనపల్లి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మండల కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రెహమాన్.ఆయనతో బుగ్గారం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కళ్యాణి టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ దూడ జీవన్ ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ముస్తాబాద్, ప్రభాతవార్త :
ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామంలో 2002-03 ఎస్ఎస్‌సి విద్యార్థులు "పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం" నిర్వహించారు. 20 యేండ్ల తరువాత బాల్యమిత్రులు ఒకచోట కలుసుకోవడం చెప్పుకోలేని మధుర అనుభవం... ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన 60 మంది విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా



గురువులతో పాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరువేసుకొని ఆత్మీయంగా పలుకరించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తి గుర్తింపు లభిస్తుందని, విద్యార్థుల ఉన్నతిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గురువులు చూపిన సన్మార్గంలో నడిచి ప్రస్తుతం ప్రతి విద్యార్థి వివిధ వృత్తుల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతూ ఆనంద జీవితాన్ని గడుపుతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. అనంతరం గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు గౌతంరావు, రమేశ్, సదానందం, శ్రీనివాస్, నరేంద్రచారి, ఆగంరెడ్డి, రవీందర్‌శర్మ, బైరి శ్రీనివాస్, మల్లేశం, వెంకటరమణ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# జువ్వాడి ఆధ్వర్యంలో జోడో యాత్రకు తరలివెళ్ళిన కాంగ్రెస్ శ్రేణులు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మునుగోడు ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గంలోని నాంపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఇంచార్జిగా వ్యవహరిస్తున్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్రకు కాంగ్రెస్ శ్రేణులు 50బస్సుల్లో ఆదివారం బయల్దేరి వెళ్ళారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ దేశంలో పలు మార్పులు రావాలని పేదోడు ధైర్యంగా బతకాలని, మంచి జరగాలని చేస్తున్న పాదయాత్రకు కాం గ్రెస్ పార్టీ కంచుకోట అని ఎంతో మంది పోరాట యోధులు జన్మించిన నేల నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం నుండి



జోడో యాత్రకు వెళ్ళడం గర్వకారణంగా ఉందన్నారు. రాహుల్ గాంధీ చేస్తున్న పాదయాత్ర వల్ల రాబోయే రోజుల్లో పలు సంచనాలు జరగడం ఖాయమని తెలిపారు. రాహుల్ గాంధీ చేస్తున్న పాదయాత్ర స్పందనను టివిలలో ప్రసారం చేస్తున్న పలు మీడియా సంస్థల మీద బిజెపి ప్రభుత్వం దాడులు చేయిస్తుందని టివిలో ప్రసారాలు ఆపగలరు కానీ రాహుల్ గాంధీ మీద ప్రజలు చూపించే ప్రేమ, అభిమానం ఆపలేరన్నారు. రాబోయే రోజుల్లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ ఎల్లాల జలపతిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇరవై రోజులుగా 'సైలెంట్ మోడ్'లో క్యాంప్ ఆఫీస్ !

### - రేపు రాత్రి నుంచి మొదలు కానున్న సందడి

గోదావరిఖని, ప్రభాతవార్త.





రామగుండం శాసన సభ్యుని క్యాంప్ ఆఫీస్ సైలెంట్ మోడ్‌లో ఉంది. గోదావరిఖని ప్రాంతంలో నడిబొడ్డున ఉన్న ఈ క్యాంప్ ఆఫీస్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఉంటే 24ఇంటూ7 అన్న చందంగా ఎప్పుడు వందల మంది ప్రజలతో ఎమ్మెల్యే ఆఫీస్ హడావుడి ఉంటుంది. గడిచిన ఇరవై రోజులుగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ మూగబోయింది. ఎప్పుడూ ప్రజలతో మమేకమై ఉండే ఎమ్మెల్యే కొంత కాలంగా నల్గొండ జిల్లా మునుగోడులో జరుగుతున్న ఉప ఎన్నికల ప్రచారం కోసం అక్కడికి ఆయన మిత్రులతో కలిసి ప్రచారంకు వెళ్లారు. ముఖ్యంగా చందర్‌తో స్నేహ సంబంధాలు ఉన్న వారు జన్మదినోత్సవం నాడు చందరన్నతో కేక్ కట్ చేయించడం, అధికంగా జరిగేవి, ఇక ప్రభుత్వ పథకాలు ఎంత చిన్న కార్యక్రమం అయిన క్యాంప్ ఆఫీస్‌లో నిర్వహణ జరిగేది. హైదరాబాద్ పోయిన రాత్రి వరకు తిరిగి వచ్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఎన్ని అభియోగాలు ఉన్న మనుషులను దగ్గరగా తీసుకొని మాట్లాడటం, ఆలింగనం చేసుకోవడం, ఏ పని అయిన చేస్తామని ఎదుటి వారిని చెక్కలగుల్లు పెట్టి ఎంతటి వారైనా ఆయన చేసే జోకులతో ముగ్దుల్ని చేసి పంపడం అయితే ఎక్కడ నేర్చుకున్న విద్యనో కానీ అందరినీ తాత్కలికంగా తగ్గించడంలో ఆయనకు ఆయన ఏ సాటి అని పలువురు చెప్పుకుంటారు.

## గోదావరిఖని పట్టణంలో పిచ్చకుక్కల బెడద

### - కార్పొరేటర్లు ఎంత మొత్తుకున్న పట్టించుకోని అధికారులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని పట్టణంలో పిచ్చి కుక్కల బెడద తీవ్రమవుతుంది. రాత్రి పూట అయితే టూవీలర్‌పై ప్రయాణించే వారికి సైతం ఈ కుక్కల బాధ తప్పడం లేదు. డ్రైవర్‌గా పని చేసుకొని బ్రతికే ఎండి.అబీబ్‌ఖాన్ గత రాత్రి అడ్డ గుంటపల్లి వద్ద నుంచి వెళ్తుండగా ఆయనపై పిచ్చికుక్కలు పైన పడి విపరీతంగా గాయపరిచాయి. ఇలా ఊరు నిండ పిచ్చికుక్కలు స్వైర విహారం చేస్తూంటే నాయకులు దీన్ని ఓ తథంగం చూసినట్లు చూస్తున్నారు. పట్టణంలో పిచ్చి కుక్కల నుంచి కాపాడాలని కోరుతున్నారు. ఇప్పటికైనా నగర పాలక సంస్థ అధికారులు స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## జోడో యాత్రకు బయల్దేరిన మెట్‌పల్లి మండల కాంగ్రెస్ శ్రేణులు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా మునుగోడు నియోజకవర్గంలోని నాంపల్లి మండలం దేవత్పల్లె నుండి కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు రాహుల్ గాంధీ జోడో యాత్రకు ఆదివారం బస్సులో బయల్దేరి వెళ్ళగా అట్టి బస్సును కాంగ్రెస్ నాయకుడు కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయకులు ఆంజనేయులు యాదవ్, రహమాన్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన సిఎన్ఆర్ ఫౌండేషన్

మల్లాపూర్ - ప్రభాతవార్త :



నియోజక వర్గంలో పర్యటించిన సిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధినేత చెన్నమనేని శ్రీనివాసరావు మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన వ్యక్తి 2017లో ఖతర్‌లో ఆత్మహత్య చేసుకోగా వారి కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. అలాగే మండలంలోని చిట్టాపూర్, యూసుప్‌నగర్, ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామల్లో పర్యటించి గల్ఫ్ మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సంధ్భంగా మృతుల కుటుంబాలకు రూ.10వేలను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి 8సం.లు గడుస్తున్నా ఇప్పటికి గల్ఫ్ బాధితుల కష్టాలు ప్రభుత్వానికి కనబడటం లేదని ఇక్కడ ఉపాది లేక గల్ఫ్ వెళ్ళడంతో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ఆత్మహత్యలు, ఆకస్మిక మరణాలు జరుగుతున్నాయన్నారు. ప్రాజెక్టుల కోసం ఎన్నో వందల కోట్లు ప్రభుత్వం ఖర్చు పెడుతుందని ఒక వంద కోట్లు గల్ఫ్ ప్యాకేజి ప్రకటిస్తే గల్ఫ్ బాధితుల కుటుంబాల్లో చిరునవ్వు నింపిన వారవుతారాని తెలిపారు. ఇప్పటికైనా సిఎం కెసిఆర్ కన్నులు తెరిచి గల్ఫ్ కార్మికుల కోసం గల్ఫ్‌లో మృతి చెందిన కుటుంబాలకు నష్టపరిహారంగా 10లక్షలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## జమ్మికుంట మండల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షునిగా సుధాకర్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మండల మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులుగా బోళ్ళ సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం ఆబాది జమ్మికుంట గ్రామంలో కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి డి. రాజు ఆధ్వర్యంలో ఓటింగ్ ద్వారా ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో జమ్మికుంట ముదిరాజ్ కులస్థులు, గంగపుత్ర కులస్థులు అందరూ కలిసి ఓట్లు వేశారు. మొత్తం 18 మంది సభ్యులు బరిలో ఉండగా ఈ ఎన్నికల్లో 9 తొమ్మిది మంది సభ్యులు గెలుపొందిన్నారు. గెలుపొందిన వారు కంకణాల బిక్షపతి, నేదురు రాజు, నేదురు సమ్మయ్య, నేదురు మల్లిఖార్జున్, బోళ్ళ సుధాకర్, బోళ్ళ స్వామి, నేదురు శంకరయ్య, దేశబోయిన మురళి, సుధా వేణుమాదవ్ గెలుపొందారు. గెలుపొందిన వారు పాలకవర్గ సభ్యులు కలిసి అధ్యక్షునిగా బోళ్ళ సుధాకర్, ఉపాధ్యక్షునిగా నేదురు మల్లిఖార్జున్, కార్యదర్శిగా కంకణాల బిక్షపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగతా 6గురు పాలకవర్గ సభ్యులుగా ఉన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.... మా గెలుపుకు కృషి చేసి మీ అమూల్యమైన ఓటు వేసి మమ్ములను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. సభ్యత్వం లేని వారికి సభ్యత్వాలు కలిపిస్తామని పాలకవర్గ సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారులు, జమ్మికుంట పోలీస్ సిబ్బంది, ముదిరాజ్ కులస్థులు, గంగపుత్ర కులస్థులు పాల్గొన్నారు.

## మునుగోడులో బిజెపి గెలుపు తథ్యం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా పుట్టపాక గ్రామంలో బిజెపి అభ్యర్థి కొమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డితో కలిసి బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యుడు, 24వ వార్డు బిజెపి కౌన్సిలర్ జక్కని కుందన్‌లు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పుట్టపర్తి గ్రామంలో పద్మశాలీలను కలిసి బిజెపికి ఓటు వేసి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో పుట్టపాక గ్రామ పద్మశాలీలు మగ్గం వేసి ఎన్నో నూతన అవిష్కరణలు చేసి పేరు ప్రఖ్యాతలు సంపాదించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు సొంతం చేసుకున్నారాని రాష్ట్రపతి ద్వారా పద్మశ్రీ అవార్డు అందుకున్నారాని తెలిపారు. మునుగోడులో బిజెపి గెలుపు తథ్యం అని భరోసా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అంబరీష్, రఘు, రాజు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌వై యోగను సద్వినియోగం చేసుకోవాలి

### -యోగాచార్యులు గురూజీ రాజరత్నాకర్

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండల కేంద్రంలోని నవంబర్ 1నుండి చేపట్టనున్న ఎస్ఎస్‌వై సిద్ద సమాధి యోగాను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలుపుతూ యోగాచార్యులు గురూజీ రాజా రత్నాకర్ ఆదివారం కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, ఆర్థిక ఎదుగదల , సామాజిక హోదా, ఆనందం, ఆత్మవిశ్వాసం, రాజకీయ చైతన్యం, భగవత్ దర్శనం, వ్యక్తిత్వ వికాసం, వృత్తిలో సామర్థ్యత, ముక్తి వంటి శాస్త్రీయమైన వంటి వాటిని యోగ ద్వారా అలవరుచుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్‌చైర్మెన్ శరత్, ముదాం ఆనంద్‌గౌడ్, లింగస్వామి, డబ్బా రమేష్, రాంప్రసాద్, వెంకట్‌రెడ్డి, ఆజాయ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామ పంచాయితీ సిబ్బందిగా నూతన కార్యవర్గం ఎన్నిక

బీర్‌పూర్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని తెలంగాణ గ్రామ పంచాయితీ సిబ్బంది నూతన కమిటీని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బేతి లక్ష్మణ్, ఉపాధ్యాక్షులు మ్యాడ గంగరెడ్డి, ప్రదాన కార్యదర్శి కననం వికాస్, కోశాధికారి ఎండి నదీమ్, సలహాదారుడు పట్టం రమేష్, లింగమల్ల మల్లేష్, సైండ్ల మల్లేష్, గోపాల్, అధ్యక్షులు గుండా గంగాధర్, కోట హరీష్, లక్ష్మణ్, సంతోష్, సాధిక్, సతీష్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## కేసీఆర్ సేవాదళం జిల్లా ఉపాధ్యాక్షుడిగా చిప్ప రమేష్

ఎలిగేడు,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం తెలుకుంట గ్రామానికి చెందిన చిప్ప రమేష్‌కు కేసీఆర్ సేవాదళం జిల్లా ఉపాధ్యాక్షుడిగా నియమించినట్లు కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా బొద్దుల మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని, ఆరు సంవత్సరాలు చెప్పులు లేకుండా తిరిగి కేసీఆర్ ఆడుగుజాడల్లో నడిచారని అన్నారు. కేసీఆర్ సేవా దళం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మొహమ్మద్ అమీర్ మాట్లాడుతూ ఎందరో తెలంగాణ వీరుల ఆత్మ బలిదానాలతో ఏర్పాటైన తెలంగాణ కోసం పోరాడిన త్యాగమూర్తులు చిప్ప రమేష్ ఒకరన్నారు. జిల్లా ఉపాధ్యాక్షుడిగా ఎన్నికైన చిప్ప రమేష్‌ను జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్,డాక్టర్ మొహమ్మద్ అమీర్లు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బాస్,జిల్లా అధ్యక్షుడు దండే వెంకటేశం,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చాతల కాంతయ్య,ఎంపీటీసీ శ్రీనివాస్,ఉపసర్పంచి నర్సింగ్గం,పిల్లి భూమయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## జాతీయ పక్షి నెమలికి వైద్య పరీక్షలు

ఎల్కతుర్తి, అక్టోబర్ 30, ప్రభాతవార్త



మండలంలోని దామెర గ్రామంలో ఇనుపరాతి గట్లల్లో జాతీయ పక్షి నెమలి ప్రమాదవశాత్తు పడిపోగా దగ్గర్లో ఉన్న కూలీలు గొర్రె తామస్ ప్రమాదంలో ఉన్న నెమలిని చూసి స్థానిక పోలీస్టేషన్‌కు తరలించి కూలీల సహాయంతో స్థానిక పశువుల డాక్టర్ వైద్య పరీక్షలు చేసి దగ్గర్లో ఉన్న కాకతీయ వనవిహార్‌కు తరలించినట్లు అటవీశాక అధికారులు తెలిపారు. స్థానిక సీఐ శ్రీనివాస్ ఎస్సై పరమేష్ కానిస్టేబుళ్ల వెంకన్న, రాజయ్య, గొర్రె తామస్ అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఎన్ఆర్ కెఎస్ చేపట్టే బైక్ ర్యాలీకి తరలిరావాలి

### జిల్లా అధ్యక్షులు మూల వీర నర్సిహులు

మామునూర్ అక్టోబర్ 30ప్రభాతవార్త:




ఉమ్మడి జిల్లా లోని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘ కార్మికులంత రాష్ట్ర అధ్యక్షులు కామల్ల అయిలన్న ఆదేశాల మేరకు బైక్ ర్యాలీ లో పాల్గొనాలని హన్మకొండ జిల్లా అధ్యక్షులు మూల నర్సిహులు పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి పంకెర్ల కుమార్ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజిముద్దిన్, డివిజన్ అధ్యక్షుడు జి.నరేందర్ మాట్లాడుతూ జిల్లా కార్మికులసమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, సంక్షేమ పథకాలు అసలైన కార్మికులకు కూకుండ అన్యులకు చెందుతున్నాయని కాబట్టి ఇలాంటి అన్యాయం జరగకుండ వాటిని సాదించడినికి బైక్ ర్యాలీ చేసి కలెక్టర్ కు వినతి ప్రతం ఇవ్వాలని కోరారు. కాబట్టి కార్మికులు అధిక సంఖ్యలో బైక్ ర్యాలీ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :





కాల్వశ్రీరాంపూర్ మండలం లోని తారుపల్లి గ్రామా నికి చెందిన బొల్లి షామిల్ చెందిన ఇల్లు ప్రమాద శాత్తు శనివారం రాత్రి షార్ట్ సర్క్యూట్ వలన ఇంట్లో ఉన్న సమాన్లు మొత్తం కాలి బూడిదయే విషయం తెలుసుకున్న కాల్వశ్రీరాంపూర్ జడ్పిటిసి వంగళ తిరుపతిరెడ్డి ఆదివారం ప్రమాద స్థలానికి వెళ్లి పరామర్శించి ప్రభుత్వం ద్వారా తక్షణ సాయంగా 50కేజీ బియ్యం నగదు 8000 అందించారు. బాధిత కుటుంబానికి ఆయన నగదు రూపేనా మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ప్రభుత్వ ద్వారా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బైరం రమేష్,ఉపసర్పంచ్ శిరీష,కుమారస్వామి,పాలకవర్గ సభ్యులు మార్తా రమేష్,నరెడ్ల సదయ్య,బొల్లి ప్రేమ్ కుమార్,ఎంసన్ సురేష్,బొల్లి సుమలత రాజేష్‌లు ఉన్నారు.

## సీఎం బహిరంగ సభకు బస్సులో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్



మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా చండూరులో జరిగిన సీఎం కేసీఆర్ బహిరంగ సభకు చౌటుప్పల్ నుంచి కార్యకర్తలో జెండా ఊపి బస్సులో బయల్దేరిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. టీఆర్ఎస్ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదిగ హక్కుల దండోరా జిల్లా కన్వీనర్ ఎర్రోళ్ళ సురేష్ మాదిగ

ఎల్కతుర్తి, అక్టోబర్ 30, ప్రభాతవార్త

మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో అధ్యక్షులు ఎర్రోళ్ల సురేష్



మాదిగ మాట్లాడుతూ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. మాదిగ హక్కుల దండోరా యూత్ విభాగం ఎల్కతుర్తి మండల యూత్ అధ్యక్షునిగా దాట్ల అరుణ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల ప్రధాన కార్యదర్శిగా మొలుగూరి వెంకటేష్‌ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల కన్వీనర్ పెండ్యాల ఆనంద్ పాల్, జిల్లా నాయకులు తూముల రాజ్‌కుమార్, చదిరం నరేష్, మారుపాక అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## హోం గార్డు కుటుంబానికి బియ్యం అందజేసిన సహచరులు

భీమదేవరపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త

ముత్తారం గ్రామంలోని హోంగార్డు కుటుంబానికి బియ్యం సహచరులు అందజేశారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన హోంగార్డు గబ్బెట రమేష్ కుటుంబానికి ఎల్కతుర్తి సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లో హోం గార్డులు రెండు క్వింటాల బియ్యాన్ని మృతుడి కుటుంబానికి అందజేశారు.

## ఆత్మీయుల మధ్య అభిమాన నాయకుని జన్మదిన వేడుకలు

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్



గ్రేటర్ వరంగల్ మహానగరం 28వ డివిజన్, టీఆర్ఎస్ జిల్లా నాయకులు గందె కల్పన నవీన్ జన్మదిన వేడుకలు ఆత్మీయులు, స్థానిక ప్రజల ఆధ్వర్యంలో డివిజన్‌లో కేక్ కటింగ్‌లతోపాటు పండ్లు, స్వీట్లు, పంపిణీ చేసి పండుగలా ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ ముఖ్యనాయకులు, ఆత్మీయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరించి వారి కష్టాలను తన కష్టాలుగా భావించి వారికి అండగా నిలిచే ఆత్మీయుడని అంతేకాకుండా తనను నమ్ముకున్న స్నేహితులకు ముఖ్యంగా టీఆర్ఎస్ పార్టీ డివిజన్ కార్యకర్తలు, స్థానిక ప్రజలకు అండగా నిలిచే ఆత్మీయుడని వారుకొనియాడారు. అనంతరం ప్రముఖ వ్యాపారవేత్తలు, డివిజన్ ప్రజలు, అభిమానులు కలిసి గందె నవీన్‌కు గజమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించి డివిజన్‌లో పలుచోట్ల మహాఅన్నదాన కార్యక్రమాలునిర్వహించారు. ఈ వేడుకల్లో మురుగన్ యాడ్స్ అధినేత రవీంద్రనాథ్, కొలిపాక శ్రీనాథ్, కళ్యాణ్ బాగ్, సంతోష్ గౌడ్, రాము, శంకర్ సింగ్; స్థానికులు, పాల్గొన్నారు.

## జంతుశాస్త్ర గురువుకు తెలుగు కవిగా సన్మానం

భీమదేవరపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త



మాణిక్యాపూర్ గ్రామానికి చెందిన జంతుశాస్త్ర గురువుకు జాతీయ శతాధికవి సమ్మేళన సన్మానం జరిగింది. ఆదివారం యాదాద్రి పద్మశాలి భవన్‌లోజరిగినయాదాద్రి కవిత్వం జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతి సామాజిక కళావేదిక అధ్యక్షులు కత్తికొండ ప్రతాప్‌నేతాజీ రమాపతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండలం మాణిక్యాపూర్‌గ్రామ వాస్తవ్యుడైన హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులుగా విధులు నిర్వర్తిస్తున్న పున్నం చందర్ నాగమల్ల జంతుశాస్త్ర అధ్యాపకులైన తెలుగు పై మక్కువతో శత పద్యాలుకైతికాలు మా యజమాన 200 పైగా వచన కవితలు తెలుగు గజల్స్ రాసినందుకు గాను శాలువా షీల్ట్ ప్రసంశా పత్రంతో ఘనంగా సంబంధించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత పున్నం చందర్ సగటు మనిషి అనే అంశంతో బతుకు జట్కాబండి అనే శీర్షిక కవితను చదివి వినిపించారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న తరుణంలో తెలుగు భాష అంతరించి పోకుండా కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని కోరారు.

## గ్రామ దేవత బొడ్రాయ్ ప్రతిష్ఠాపనకు శ్రీకారం

హసన్‌పర్తి అక్టోబర్ 30ప్రభాతవార్త:

హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలోని గ్రామ పరిధిలో ఎంతో కాలం నుండి ప్రతిష్ఠాపన చెయ్యాలనుకున్న గ్రామ దేవతలైన బొడ్రాయ్ కార్యరూపం దాల్చింది. ఇప్పటి వరకు అనివార్యక కారణాల వలన ప్రారంభం నోచుకోలేక పోయినప్పటికి, గ్రామ శ్రేయస్సు కోసం బొడ్రాయి ప్రతిష్ఠాపన అవసరమని కుల సంఘాలు పెద్దలు ఆదివారం సమావేశమై నిర్ణయించారు. అతి త్వరలో ప్రతిష్ఠాపన చేయాలని స్థానిక డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామ కుల పెద్దలు, నాయకులు, ఉపాధ్యాయిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంస్కృత కళాశాల విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

**- బిజెపి పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్‌బాబు**



వేములవాడ, ప్రభాతవార్త : వేములవాడ శ్రీరాజరాజేశ్వర సంస్కృత డిగ్రీ కళాశాల విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని బిజెపి పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్‌బాబు కోరారు. ఆదివారం స్థానిక నాయకులతో కలిసి కళాశాల విద్యార్థులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాదిమంది విద్యార్థినీ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించిన శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర వ్రహించబడుతున్న శ్రీరాజ రాజేశ్వర సంస్కృత డిగ్రీ కళాశాల నిర్లక్ష్యానికి గురవు తుందన్నారు. నూతన భవనం కట్టడానికి విద్యార్థినీ విద్యార్థులను ఖాళీ చేయించి బాలికలను ప్రైవేట్ బిల్డింగ్‌లో, బాలురను ఓపెన్ హాల్లో ఉంచుతూ వారి పట్ల కళాశాల నిర్వాహక అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. విద్యార్థులకు సరైన సదుపాయాలు లేక సరైన భోజనం లేక అస్వస్థతకు గురవడం జరుగు తుందని, ఒక విద్యార్థిని గత రెండు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్నరాత్రి వేములవాడ ఏరియా ఆసుపత్రిలో అడ్మిట్ చేసి తూతూ మంత్రంగా చేతులు దులుపు కున్నా రన్నారు. మహిళా విద్యార్థినీ పట్ల అస్వస్థతకు గురైన ఒక బాధితురాలుకు తోడుగా ఒక మహిళా ఉద్యోగిని గానీ ఒక మహిళా వార్డెన్‌ను కానీ, ఒక మహిళా సహాయకురాలిని ఏర్పాటు చేయలేని పరిస్థితిలో కళాశాల అధికారులు ఉన్నారని ఆరోపించారు. కోట్లాది రూపాయలు దేవాలయం సొమ్మును ఇష్టం వచ్చిన ప్రాంతాలకు తరలించే అధికారులు నిరుపేద విద్యార్థినీ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంలో విఫలమ వుతున్నారని అన్నారు. బాధిత విద్యార్థిని వేముల వాడ ఏరియా ఆసుపత్రిలో పరామర్శించి తోడుగా ఉన్న విద్యార్థులకు భరోసా కల్పించినట్లు తెలిపారు. విద్యార్థుల వసతులపై దేవాలయ కార్యనిర్వహణ అధికారి పర్యవేక్షించాలని, విద్యార్థినీ విద్యార్థులకు ఏదైనా జరిగితే బిజెపి పార్టీ ఆందోళనలు పెద్ద ఎత్తున ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ముప్పిడి శ్రీనివాస్, నాయకులు అన్నారం శ్రీనివాస్, పిస్నింటి హన్మాండ్లు, బిళ్ళ కృష్ణ, నామాల శేఖర్, రాహుల్, నవీన్, మోక్షిత్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మునుగోడు టిఆర్ఎస్‌దే

**- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్**

సైదాపూర్, ప్రభాతవార్త :



మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి విజయం సాధిస్తాడని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అన్నారు. ఆదివారం మునుగోడు నియోజకవర్గంలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలే టిఆర్ఎస్ పార్టీని గెలపిస్తాయని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సిఎం కెసిఆర్ రైతుబంధు, కళ్యాణలక్ష్మీ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ అధ్యక్షులు సోమారం రాయ్య, రాజేశ్వర్‌రెడ్డి, రేగుల అశోక్, ఎల్కపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. కార్తీకమాసం ఆరంభం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి స్వామివారి దర్శనార్థం ఆలయం క్యూలైన్లలో బారులు తీరారు. రాజన్నకు అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కుతో పాటు ఇతర ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు

## దళిత రత్న అవార్డు గ్రహీత

# అంబాల ప్రభాకర్ (ప్రభు)

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఇటీవల అగ్ని ప్రమాదానికి గురైన బాధిత కుటుంబాలను దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ ( ప్రభు ) పరామర్శించి, బట్టలు, బెడ్ షీట్స్, దివాన్ బల్లను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మేదరి వాడలో నివాసముంటున్న మొలుగూరి మధునమ్మ, మల్లయ్య రోడ్డుపై గుడారం వేసుకుని కొన్ని సంవత్సరాలుగా చీపుర్లు, తట్టలు తయారు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. గత మంగళవారం తెల్లవారుజామున స్టార్ట్ సర్క్యూట్ కావడంతో ఇల్లు, ఇంట్లో ఉన్న వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. బాధిత కుటుంబాన్ని అంబాల ప్రభాకర్ ఆదివారం సాయంత్రం పరామర్శించి సంఘటనకు జరిగిన వివరాలను బాధితులను అడిగి తెలుసుకుని ఓదార్చారు. సంఘటన గురించి తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ తన ఆత్మీయ మిత్రులకు సమాచారం అందించారు. వారు స్పందించి సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. జమ్మికుంటలోని నందిని బట్టల షాప్ అధినేత పాకాల నరసింహా రెడ్డి 8 జతల బట్టలు, నాలుగు జతల స్వెటర్లు, అపర్ణ ఫర్టిలైజర్ అధినేత విజయ్ రెండు చెద్దర్లు అందించారు. ప్రభాకర్ తన సొంత ఖర్చులతో బల్ల (బెడ్)తో పాటు బాధిత కుటుంబానికి జయంతి మెస్ నుండి వారి కుటుంబానికి కొన్ని రోజులకు భోజనం వసతిని కల్పించారు. ఈ కార్యక్రమంలో రాం రాజబాబు, మారుమూల ఆనందం, టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం హుజురాబాద్ నియోజకవర్గం నాయకులు అంబాల రాజు, టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బండారి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో ఎన్నికల

# ప్రచారంలో జడ్పీటీసి

చందుర్తి, ప్రభాతవార్త :



మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో చందుర్తి జడ్పీటిసి నాగం కుమార్ పాల్గొన్నారు. గట్టుప్పల్ మండలం వెలమ కన్నె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతికి మద్దతుగా జడ్పీటిసితో పాటు నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి కుమార్ మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో అధికార పార్టీ బిజెపి, టిఆర్ఎస్ అభ్యర్థులకు బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళా అభ్యర్థి పాల్వయి స్రవంతిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమ్‌రాజ్ కనకరాజు, తిప్పని శంకర్, దొంతుల మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపులు

**- బిల్డింగ్ పై నుండి పడి వెన్నుముకలో గాయాలు**

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న కొల్లూరు నందిని గత మూడు రోజుల క్రితం పాఠశాల బిల్డింగ్ పై నుంచి ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడడంతో వెన్ను ముకలో తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స కోసం దాతలు సహాయం చేస్తే ఆపరేషన్ చేయించుకోవాలని ఎదురుచూస్తుంది. వివరాల ప్రకారం.... కొల్లూరు నందిని మూడు రోజుల క్రితం పాఠశాల బిల్డింగ్ పై నుంచి కింద పడడంతో వెన్నుమూకలో తీవ్ర గాయాలు కాగా కరీంనగర్‌లోని కార్తీకేయ ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వెళ్ళగా వెన్నుమూకలో క్రాక్ రాగా ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారు. కానీ చిన్నతనంలోనే నాన్నను కోల్పోయిన నందిని దాతల సహాయం కోసం ఎదురుచూస్తుంది. రజక కులవృత్తి చేసుకుంటూ చాలి చాలని జీతంతో నందిని అమ్మ స్వరూప పిల్లలను చదివిస్తుంది. కానీ ఆపరేషన్ కోసం 3 లక్షల అవుతుండగా చేతిలో డబ్బు లేకపోవడంతో దాతల కోసం ముందుకు వచ్చి సహాయం అందించాలని కోరుతున్నారు. ఎవరైనా దాతలు 9959034822 నెంబర్‌కి ఫోన్ పే చేసి సహకరించాలని వేడుకుంటుంది. కాగా కస్తూర్బా గాంధీ ప్రిన్సిపాల్, సిబ్బంది ఎవరు ఇంత వరకు వచ్చి పరామర్శించలేదని, ఫోన్ ద్వారా నందిని బాగోగులు తెలుసుకున్నట్లు తెలిపింది.

# నూతన నియామకం

సైదాపూర్, ప్రభాతవార్త :



అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల కార్య వర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. మండల కేంద్రం లోని సదాశివ మీ సేవా ఆవరణలో అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కాయిత రాములు, ప్రధాన కార్యదర్శిగా గున్నాల కృష్ణమూర్తిగౌడ్, గౌరవ అధ్యక్షులుగా బత్తుల కొంరయ్య, గౌరవ సలహాదారులుగా పొడిశెట్టి వెంకటరాజం, బత్తుల లక్ష్మీనారాయణ, రాయిశెట్టి చంద్రయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా బిక్షపతి నాయక్, కూనమల్ల మొండయ్య, గాదెపాక కుమార్ రాజా, సంయుక్త కార్యదర్శిగా మట్టెల రవీందర్, పెసరి రాజుముదిరాజ్, రుద్రారం రవితేజ, కోశాధికారులుగా బొడిగ కొంరయ్య, మారబోయిన శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా గడ్డం శేఖర్, జెల్ల మల్లేష్, మండల జంపయ్య, సాంస్కృతిక కార్యదర్శిగా సుద్దాల నరసింహం, కార్యవర్గ సభ్యులుగా చల్లూరి రవీందర్, ఎర్రల శ్రీనివాస్, గుంటి శ్రీనివాస్, తీగల సదాశివ, పోతరాజు సంపత్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్వల రామచంద్రం, రాష్ట్ర కార్యదర్శి మేడి మహేష్, జిల్లా కార్యదర్శి గరిగే ప్రభాకర్, రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రటరీ మొగురం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌టిపి ప్యాకెట్ క్యాలెండర్‌ను

# ఆవిష్కరించిన వైఎస్ షర్మిల

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



వైఎస్సా ర్‌టిపి అధ్యక్షు రాలు వైఎస్ షర్మిల 195వ పాదయాత్రలో భాగంగా మెట్‌పల్లిలో వైఎస్ షర్మిల పాదయాత్ర ఆది వారం కొనసాగింది. ఈ సందర ్భంగా పట్ట ణానికి చెందిన ద్యావనపల్లి శ్రవణ్‌కుమార్ సొంత నిధులతో రూపొందించిన వైఎస్సా ర్‌టిపి ప్యాకెట్ క్యాలెండర్‌ను షర్మిల ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను, రైతులను సిఎం కెసిఆర్ ప్రభుత్వం మోసం చేస్తుందని, రాబోవు రోజుల్లో వైఎస్ఆర్ ప్రభుత్వం రాగానే రైతులను, విద్యార్థులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. నేటి టిఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యార్థులు, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారాని కోట్ల రూపాయలు నొక్కడానికే ప్రాజెక్టులు కడుతున్నారాని తెలిపారు. లక్ష ఋణమాఫీ ఇవ్వరు కానీ మునుగోడు ఉప ఎన్నికల్లో కోట్ల రూపాయలు ఎలా ఖరు ్చ చేస్తారాని ప్రశ్నించారు. కాగా క్యాలెండర్‌ను రూపొందించిన శ్రవణ్‌కుమార్‌ను అభినందించారు.

## నవంబర్ 2న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నవంబర్ 2న ఉదయం 11గంటలకు ఎంపిపి రాచకొండ లక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపిడివో విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ, విద్యుత్ శాఖ, వైద్య, ఆరోగ్య శాఖ, మిషన్ భగీరథ, విద్య, పంచాయతీ రాజ్, సమగ్ర స్త్రీ, శిశు సంక్షేమ, పశు పోషణ, అటవీ శాఖ, ఆర్అండ్‌బి, ఇరిగేషన్, ఎస్ఆర్ఎస్‌పి, సింగరేణి, పౌరసరఫరాల, మత్స్య శాఖ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఆర్‌టిసితోపాటు అధ్యక్షురాలు అనుమతితో ఇతరత్రా అంశాలపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులతో నిర్ణీత సమయంలో సమావేశానికి హాజరు కావాలని సూచించారు.

## సిఎంఆర్ చెక్కుల పంపిణి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**



పట్టణం లోని 17వార్డులో సిఎంఆర్ లబ్ధిదారులకు వార్డు కౌన్సిలర్ గుండ్లపల్లి నీరజ చెక్కులను అదివారం అందజేవారు. ఈ సదంర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలకు ఎంతో ఉపయెగ పడుతుందని అన్నారు. వార్డులోని 4 మంది లబ్ధిదారులకు 1లక్ష31వేయ్యి500రుపాయల సిఎంఆర్ చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. కొంక శ్రీహరి 60వేలు, మ్యాన బాలకిషన్‌కు 30వేలు, పేర్ల అన్నపూర్ణ 25 వేలు, సామల శ్రీనివాస్ 16వేల500 రుపాయల చెక్కును అందజేశారు. మంత్రి కేటిఆర్ ప్రత్యేక చోరవతో సిఎంఆర్ చెక్కులను మంజురు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణచందర్, వార్డు అధ్యక్షుడు పంతం శ్రీనివాస్, కోమాకుల ఆంజనేయిలు, గడ్డం సుధాకర్, సంగెం రాము ,కోడం రాజు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరులు రాజకీయంగా ఎదుగాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

కుమ్మరులు రాజకీయంగా ఎదుగాలని రాదారపు తిరుపతి అన్నారు.



అదివారం కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం రాదారపు శంకర్ అధ్యక్షతన జిల్లా కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ కుమ్మరులు ఐక్యతను చాటుకోవాలని వృద్ధి చెందాలని అన్నారు. గ్రామల కమిటిలు, మండల, జిల్లా కమిటిలను బలంగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాచర్ల వెంకన్న, ఇల్లందుల వెంకన్న, అశోక్, దశరథం, నాగరాజు, వాసు, పర్శరాములు, నరేష్, యాదగిరి ప్రశాంత్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# భావి భారత దేశానికి కాబోయే ప్రధాన మంత్రి రాహుల్ గాంధీ

- దక్షిణ భారతంలో విజయవంతంగా కొనసాగుతున్న భారత్ జోడో యాత్ర
- ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ వెల్లడి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

భారత దేశానికి కాబోయే కొత్త భావి భారత ప్రధాన మంత్రి రాహుల్ గాంధీ అని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ అన్నారు. ఆయన ఆదివారం నాడు స్థానిక ఐఎన్‌టియుసి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. దేశ ప్రజలు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు అన్ని రకాలుగా ప్రజలు సంపూర్ణ మద్ధతు ఇస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘన విజయం చేయాలని ఐఎన్‌టియుసి శ్రేణులకు సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. గత ఎనిమిది సంవత్సరాలుగా దేశంలో పాలిస్తున్న మోడీ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేయకుండా దేశంలో ద్వేష భావన పెంచి ప్రాంతీయ మత విబేధాలు పెంచారని, అంతేగాకుండా గత 70 ఏళ్లుగా ఎన్నడూ లేని విధంగా ఈ దేశ ఆర్థిక వ్యవస్థను దౌర్భాగ్య స్థితికి తీసుకు వచ్చారని, దేశంలో దరిద్రం పెరిగిపోయిందని, యువత ఉద్యోగాలు లేక అవస్త పడుతున్నారని, పెట్రోల్, డీజిల్, నిత్యవసరాల ధరలు పెరిగిపోయి సామాన్యుడు బ్రతికే పరిస్థితి లేకుండా చేశారని, బిజెపేయేతర రాష్ట్రాలలో ప్రభుత్వాలను కుల్చడమే పనిగా బిజెపి ప్రభుత్వం పాలిస్తుందని, రాష్ట్రంలో



కెసిఆర్ 2లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని విఫల మయ్యారని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తా అని ఇవలేదని అన్నారు. కాంగ్రెస్ హయాంలో అనేక ప్రాజెక్టలు, విద్యా సంస్థలు నెలకొల్పిందని, రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఆదివారం తెలంగాణలోకి ప్రవేశించిందని, కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు సాగుతున్న ఈ యాత్రలో ఐదో రాష్ట్రం తెలంగాణ అని, అంతేకాదు భారత్ జోడో యాత్ర తెలంగాణలోనే 1500 కిలోమీటర్ల మైలురాయిని దాటనుందని, ఈ యాత్రకు దేశంలోని అన్ని వర్గాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, అంతేగాకుండా దేశంలోని పారిశ్రామిక వేత్తలు, జర్నలిస్ట్‌లే కాకుండా విదేశాల నుంచి కూడా విశేష ఆదరణ వస్తుందని, ఈ యాత్ర తరువాత 56 అడుగుల చాతిగల ప్రబుద్ధుడు లిల్లీపుట్ అయ్యే అవకాశం ఉందని, భారత దేశంలో రాహుల్ గాంధీ అతి పెద్ద నాయకునిగా మారే అవకాశం ఉందని అన్నారు. ఈ యాత్రకు రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం, సింగరేణి కార్మికులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని పిలుపు



నిచ్చారు. కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నర్సింహా రెడ్డి, సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సిద్ధంశెట్టి రాజమౌళి, సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గుమ్మడి కుమారస్వామి, సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, సీనియర్ నాయకులు లక్ష్మిపతి గౌడ్, దాస్, అక్బర్ అలీ, దేవి, భూమయ్య, నరేందర్, వికాస్ కుమార్, టైశాన్ శ్రీను, సదానందం, మనోహర్, గుడేటి శ్రీనివాస్, సాగర్, మార్కండేయక, ఫిట్ కమిటీ నాయకులు, బ్రాంచి కమిటీ నాయకులు, కార్యకర్తలున్నారు.

## మెట్‌పల్లిలో వైఎస్ షర్మిల పాదయాత్ర

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**




వైఎస్సా ఆర్‌టిపి అధ్యక్షురాలు షర్మిల 195వ పాద యాత్ర ఆదివారం మెట్‌పల్లిలో జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలోని జాతీయ రహదారిపై పాద యాత్ర చేస్తున్న షర్మిలను సుఖీభవ ఆర్గనైజేషన్ వ్యవ స్థాపకుడు బొక్కెనపల్లి నాగరాజు కలిసి గులాబి పువ్వును అందించి సాదరంగా ఆహ్వానించారు. షర్మిలతో రోడ్డుపై ముచ్చటించి వైఎస్సార్ ప్రవేశపెట్టి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా తాను లబ్ది పొందినట్లు ఆమెకు తెలిపారు. అనంతరం షర్మిలతో గురుకులాలలోని వసతుల గురించి వివరించారు. ప్రజాప్రతినిధులు ఓట్ల కోసం, కుల సంఘాలకు లక్షల నిధులు ఇస్తున్నారాని విద్యావంతులుగా తయారుచేసే గురుకులా పాఠశాలలో మౌలిక సదుపాల కోసం మాత్రం నిధులు ఇవ్వకుండా విద్యార్థులను అధోగతికి గురి చేస్తున్నారాని తెలిపారు. ఎందుకంటే విద్యార్థులకు ఓటు హక్కు లేదనే కదా...? అని విన్నవించారు. ప్రతి గురుకులానికి నిధులిచ్చి కాపాడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులదని, సంబంధిత రాజకీయ నాయకులదని షర్మిల దృష్టికి తీసుకరావాలని ఏ పార్టీ ఆధికారంలోకి వచ్చినా గురుకులాలను ప్రభుత్వ పాఠశాలలను గుర్తించి వాటికి సరిపడ నిధులు కేటాయించాలని కోరారు.

## రెండు కాళ్ళతో నవాబుపేటలో మరో లేగదూడ జననం

### అవయవ లోపంతో జన్మించినప్పటికి ఆరోగ్యంగా లేగదూడ

**చిగురుమామిడి, ప్రభాతవార్త**



గత అయిదు రోజుల కిందట అవయవ లోపం తో రెండు కాళ్ళతో చిగురు మామిడిలో జన్మిం చిన లేగదూడ సంఘ టన మరిచిపోక ముందే నవాబుపేట గ్రామంలో మరో లేగ దూడ రెండు కాళ్ళతో ఆదివారం రోజున జన్మిం చిన సంఘటన అందరినీ ఆశ్చ ర్యానికి గురి చేస్తుంది. గ్రామానికి చెందిన చెరుకు బాబు అనే రైతు తాను పెంచుకుంటున్న ఆవుకు ఆవయవ లోపంతో రెండు కాళ్ళతో లేగదూడ జన్మించినట్లు, ఆరోగ్యంగానే ఉన్నట్లు తెలిపాడు. భవిష్యత్తులో పెంపకం ఇబ్బంది అవుతుందని రైతు బాధ పడుతున్నాడు. తరుచుగా ఇలాంటి జననాలు పునరావృత్తం గురించి పశువైద్యశాఖను ప్రభాతవార్త వివరణ కోరగా కేవలం జన్యుపర కారణాలతో మాత్రమే ఇలా అవయవ లోపాలతో జన్మించడం జరుగుతుందని అంటున్నారు.

# తెరాసా తీర్థం పుచ్చుకున్న పాలకుర్తి, అంతర్గాం మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు

**పాలకుర్తి, ప్రభాతవార్త.**

పాలకుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, జయ్యారం ఎంపిటిసి గంగాధర రమేష్ గౌడ్, అంతర్గాం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మేరుగు పోచం గౌడ్ తెరాసా తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు వారు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సమక్షంలో మునుగోడులో తెరాసాలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెరాసా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పాలకుర్తి సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మల్లెత్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వీరు కారెక్కారు. గత కొన్ని సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలో గంగాధ రమేష్ గౌడ్ చురుకైన పాత్ర పోషిస్తున్నారు. దాదాపు 20 సంవత్సరాలుగా గంగాధర రమేష్ గౌడ్ కాంగ్రెస్‌లో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుత రామగుండం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు అత్యంత



సన్నిహితులుగా వ్యవహరించిన రమేష్ గౌడ్ ఉన్న ఫలంగా తెరాసా తీర్థం పుచ్చుకోవడంతో మండలంలో చర్చనీయాంశంగా మారింది. పాలకుర్తి మండలంలో గంగాధర రమేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీకి చుక్కానిగా వ్యవహరిస్తున్నారు. గతంలో ఆయన రెండు దఫాలు సర్పంచ్‌గా పని చేశారు. ప్రస్తుతం ఎంపిటిసిగా కొనసాగుతున్నారు. గత కొద్ది రోజుల క్రితమే జిల్లా మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో కూడా గంగాధర రమేష్ గౌడ్ భేటీ కావడం జరిగింది. తాజాగా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం అందర్ని ఒక్కసారిగా విస్మయానికి గురి చేసింది. రమేష్ గౌడ్ చేరిక కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బగా భావించవచ్చని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. రమేష్ బాటలోనే మరికొంత మంది తెరాసా తీర్థం పుచ్చుకోనున్నారని తెలుస్తోంది.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన సర్పంచ్

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 30, ప్రభాతవార్త:

మండలంలోని తాటికొండ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో అభివృద్ధి పనులను సర్పంచ్ చల్ల ఉమాసుధీర్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తుందని తెలిపారు. అందులో భాగంగా ఆరోగ్యకేంద్రంలో ఇన్ఫ్రాస్ట్రక్చర్



స్ట్రెంతింగ్ రిపేర్‌కోసం నాలుగు లక్షల రూపాయలు అలాగే ఆటోయూనియన్ పబ్లిక్ టాయిలెట్ కోసం నులు మంజూరయ్యాయని తెలిపారు. నాణ్యతలోపం లేకుండా పనులను త్వరితగతిన పూర్తిచేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఘనపూర్ వైస్ ఎంపీపీ చల్లాసుధీర్‌రెడ్డి, వార్డుసభ్యులు ఉమ్మగోని రమ, మారపాక పద్మ, పండుగ లక్ష్మి, మారపాక రేణుక, దామెర ఉపేంద్ర, మహమ్మద్ గయాస్, బర్మా రాజయ్య, ఎడమ లావణ్య, పర్మ రాజు, పండుగ రమేష్, తాటికొండ సంపత్‌కుమార్, సమ్మయ్య, సంపత్, శ్రీధర్, ఎండి.సాజిద్, శ్రీనివాస్, నరేష్ పాల్గొన్నారు.

## రక్తదానం అన్నింటికన్నా గొప్పదానం

### - ఏసీపీ రఘుచందర్

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 30, ప్రభాతవార్త:

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక మా గార్డెన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏసీపీ డి.రఘుచందర్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ఆపదలో ఉన్న వ్యక్తులకు, తలసేమియా వ్యాధితో బాధపడుతున్న బాధితులకు వలన పరోక్షంగా ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో యువతి యువకులు, లయన్స్‌క్లబ్ సభ్యులు, మీడియా మిత్రులు, వ్యాపార వేత్తలు,ఆటోడ్రైవర్లు పాల్గొని 80యూనిట్ల రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు. రక్తదానం చేసిన వారు రక్తదాతలుగా, ప్రాణదాతలుగా నిలిచిపోతారని వారికి ఏసీపీ కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో



సీఐ అల్లె రాఘవేందర్, రఘునాథపల్లి సీఐ సంతోష్, ఎస్ఐలు శ్రావణ్‌కుమార్, వీరేందర్, రఘుపతి పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## గుండెపోటుతో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు మృతి

జఫర్‌గడ్, అక్టోబరు 30, ప్రభాతవార్త:

మండలంలోని ఓబులాపూర్ గ్రామానికిచెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఓబ్లాపూర్ గ్రామానికి చెందిన గార్లపాటి సురేందర్‌రెడ్డి గుండెపోటోతు మృతిచెందడం జరిగిందని గ్రామస్థులు తెలిపారు. సురేందర్‌రెడ్డి జఫర్‌గడ్ హైస్కూల్‌లో హెచ్‌ఎంగా పనిచేసిన ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతిచెందడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. మృతికి డీటీఎఫ్‌మండలశాఖ తీవ్ర సంతాపం ప్రకటించడం జరిగింది. అదేవిధంగా పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు సంతాపం తెలిపారు.

# జోడోయాత్రపై టీఆర్ఎస్‌పార్టీకి మాట్లాడే నైతికహక్కులేదు

### - మాజీ పీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రాహుల్‌గాంధీ జోడోయాత్రపై టీఆర్ఎస్‌పార్టీకి మాట్లాడే నైతికహక్కులేదని మాజీ పీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. జనగామ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మాజీ పీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం పొన్నాల లక్ష్మయ్య విలేకరులతో మాట్లాడుతూ రాహుల్‌గాంధీ ప్రజలకోసం చేసే యాత్రపై మాట్లాడే అర్హత ఎవరికీ లేదని, స్వాతంత్ర్య పోరాటంతో బీజేపీ ఎక్కడుంది. వారు పోరాడారు, మూడురంగుల జెండాపట్టుకుని తిరిగారా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిన చరిత్ర కేసీఆర్‌ది అని, సీఎం కేసీఆర్ తెలంగాణలో దోచుకున్నది చాలకనే జాతీయ రాజకీయాలకు దిగారని ఎద్దేవా చేశారు. ఫాంహౌస్‌లో ఉండి రాజకీయం చేసే వాళ్లు దేశరాజకీయాలు ఎలా చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశ్రారు. ప్రజలు అవసరమైనప్పుడు సరైన సమాధానం చెప్తారన్నారు. భారత్‌జోడోయాత్ర కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు కొనసాగుతుందన్నారు. ఈ శతాబ్దంలో రాహుల్ పాదయాత్ర చారిత్రాత్మకం అని, కాంగ్రెస్‌పార్టీ చరిత్రలో ఇది మూడవ ఘట్టం అన్నారు. మహాత్మాగాంధీ దండి పాదయాత్ర, ఉప్పుసత్యాగ్రహం, స్వాతంత్ర్యపోరాటానికి ఈ యాత్ర ఊపునిచ్చిందన్నారు. స్వాతంత్ర్యం రాకముందుకు దేశం సంపన్న దేశం అని ఇప్పుడు ఎవరెవరో పాలిస్తూ దిగజార్చారన్నారు. విభజించాలి పాలించాలి పరిపాలనలోకి రావాలి అనేది కేంద్ర ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. తెలంగాణలో భారత్‌జోడో యాత్రను జయప్రదం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్‌లింగాజీ, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, పట్టణ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, జిల్లానాయకులు ఉడుత రవియాదవ్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు లొక్కుంట్ల ప్రవీణ్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు వేమళ్ల రాజనర్సింహారెడ్డి, మండల అధ్యక్షుడు కొన్నె మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చిన్నమడూరు బీసీ హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్‌చేయాలి

జనగామ, అక్టోబరు 30, ప్రభాతవార్త:

చిన్నమడూరు బీసీ హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని ఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగె సందీప్ డిమాండ్‌చేశారు. విద్యార్థులు లేకపోయినా హాస్టల్‌లో విద్యార్థులు 30మందికి పైగా ఉన్నారని తప్పుడు సమాచారం ఇస్తు ఉన్న ఐదుమంది విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని మండిపడ్డారు. అదేవిధంగా ఎప్పుడు కూడా సమయపాలన పాటించకుండా వ్యక్తిగత పనులుచేస్తూ అధికారులను విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. హాస్టల్‌లో పరిశుభ్రత సరిగ్గా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇట్టి విషయాన్ని పలుమార్లు బీసీ జిల్లా అధికారికి ఆధారాలతో ఉన్న వినతిపత్రం ఇచ్చిన తూతూ మంత్రంగా విచారణ జరిపి వార్డెన్‌తో కుమ్మకైనారని ఆరోపించారు. వెంటనే జిల్లా కలెక్టర్ విచారణ జరిపి హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్‌చేశారు. లేనియెడల ఉద్యమాలు చేపడుతాం అని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా నాయకులు యాకు మహేందర్, అఖిల్ వెంకన్న పాల్గొన్నారు.




## రైతుల ఆర్థికాభివృద్ధే సీఎం ధ్యేయం

బచ్చన్నపేట,అక్టోబరు 30, ప్రభాతవార్త:

రైతుల ఆర్థికాభివృద్ధే సీఎం కేసీఆర్ ధ్యేయమని రైతుబంధు జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డిఅన్నారు. ఆదివారం మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతుబంధు జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, పీఏసీఎస్ బచ్చన్నపేట మండలం చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, తమ్మడపల్లి గ్రామ సర్పంచ్ కవిత రాజు కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పంటలు పండించిన రైతన్నలకు, మంచి గిట్టుబాటు ధర అందించేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2060, బిగ్రేడ్ ధాన్యానికి రూ.2040 మద్దతు ధర అందిస్తుందని, రైతులు అమ్మిన ధాన్యానికి సంబందించిన అన్ని ధ్రువపత్రాలు సకాలంలో అందిస్తే వారం రోజుల్లోనే నేరుగా రైతుల ఖాతాల్లో ధాన్యనికి సంబంధించిన డబ్బులను జమచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కంసాని సిద్దారెడ్డి, పీఏసీఎస్ సీఈవో బాలస్వామి, వైస్‌చైర్మన్ బెజాడి సిద్దులు, డైరెక్టర్లురాములు, దాసారం శ్రీనివాస్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# హమాలీ కార్మికులకు సంక్షేమ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటుచేయాలి

రఘునాథపల్లి, అక్టోబరు 30, ప్రభాతవార్త:

హమాలీ వర్కర్స్ యూనియన్ సీఐటీయు జనగామ జిల్లా ప్రధానమహాసభ రఘునాథపల్లిమండల కేంద్రంలోని ఏఎస్‌ఆర్ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ మహాసభకు ముందు స్థానిక బస్టాండ్‌నుంచి వందలాదిమంది కార్మికులతో మహా ప్రదర్శనగా వైఎస్‌ఆర్ గార్డెన్‌కు చేరుకుని సంఘం జెండాను రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ ఆవిష్కరించగా అనంతరం ఏర్పాటుచేసిన సభకు అధ్యక్షవర్గంగా చిట్యాలసోమన్న బైరగోని బాలయ్య వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐదుల లక్షలమంది, మన జిల్లాలో 8వేలమంది వివిధ రకాల హమాలీలు, దడవాయిలు, దాట, సడేం, సివిల్‌సప్లయ్ హమాలీ, బజారు హమాలీ, గ్రామీణ హమాలీ, ప్రైవేటు ట్రాన్స్‌పోర్ట్ హమాలీ, షాపు గుమాస్తాలు తదితర హమాలీలు ఇలా అనేక రకాలుగా పనిచేసే హమాలీ కార్మికులు ఉన్నారని వారికి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి నిధులు కేటాయించాలని వీరు సమాజ అభివృద్ధిలో మానవ అవసరాలు తీర్చే నిత్యావసర సరుకులను ఎగుమతి దిగుమతి ద్వారాసేవ లందిస్తున్నవారు అన్నారు. రాష్ట్రంలో హమాలీ కార్మికుల సంక్షేమంకై వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఈ మహాసభలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు, జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సుంచు విజేందర్, జోగు ప్రకాష్, మహాలక్ష్మి, పాల్గొన్నారు.



# ఇందిరాగాంధీ విగ్రహం సుందరీకరణ

## కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్‌నాయకులు

__నర్సింహులపేట,అక్టోబర్ 30,ప్రభాతవార్త__

జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలోని ఇందిరాగాంధీ విగ్రహానికి నూతన రంగుల అద్దాలని కోరిన వెంటనే స ్పందించి విగ్రహాన్ని సుందరీకణ చేసిన మున్సిఫల్ చైర్మెన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు టిపిసిసి ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదరి ్శ గుగులోతు వెంకట్‌నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జాతీయ నాయకులైన జ్యోతిరావుపూలే,అంబేద్కర్,జగ్జీవన్‌రావు,మహాత్మాగాంధీ,సుభాష్ చంద్రబోస్ మొదలైన జాతీయ నాయకుల జయంతి,వర్ధంతిలకు నూతన రంగులను అద్దాల్సి ందిగా మున్సిఫల్ కమిషనర్‌కు మున్సిఫల్ చైర్మెన్‌కు సూచించడం సంతోషకరమన్నారు.ఇందిరాగాంధీ భారతదేశ ప్రధానిగా బడుగు,బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు పర్చాం న్నారు.దేశంకోసం ప్రాణత్యాగం చేసిన మహనీయురాలని కొనియా డారు.కేం ద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు చేస్తున్న ప్రజావ్యతిరేఖ పాలనను ఎండగట్టేవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. రాహుల్‌గాంధీ చేపట్టిన జోడో యాత్రకు మహబూబాబాద్ నియోజకర్గంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎన్టియూసీ జిల్లా అధ్యక్షులు వెన్నమల వెంకటస్వామి,జిల్లా ఓబిసి నాయకులు చెన్న సీతరాములు,మైనార్టీ మండల నాయకులు అరుణ్,పట్టణ బిసిసెల్ అధ్యక్షులు లింగాల వీరభద్రం,శంకర్‌నాయక్,యుగేందర్,బోడ రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.



# హామీలను అమలుచేయడంలో ప్రభుత్వం విఫలం

__నర్సింహులపేట,అక్టోబర్ 30,ప్రభాతవార్త__

ఎన్నికల నేపద్యంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేసిఅర్ ప్రభుత్వం విఫలం చెందిందని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు నెలకుర్తి చంద్రారెడ్డి అన్నారు.ఆదివారం మండలం నుండి జోడో యాత్రకు నాయకులు బయల్దేరగా జెండా ఊపి ప్రారంభించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ...ముఖ్యమంత్రి కేసిఅర్ గత ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపర్చకుండా పోవడం అంటే తెలంగాణ ప్రజలను మోసం చేయడమే అన్నారు.కేంద్రరాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలకు కాంగ్రెస్‌పార్టీ జాతీయ నాయకులు రాహుల్‌గాంధీ చేపట్టిన జోడోయాత్రకు మంచిస్పందన వస్తుందన్నారు.రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గుగులోతు లలిత,నాయకులు నరేష్,రవికుమార్,ఎండి ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.




# నేటి భారత్‌జోడో యాత్రను జయప్రధం చేయాలి

__నెల్లికుదురు,అక్టోబర్ 30,ప్రభాతవార్త__

తెలంగాణలో ఈ నెల 23నుండి నవంబర్ 7వరకు కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్రకు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నెల్లికుదురు పిఏసిఎస్ డైరెక్టర్ బాలాజీ నాయక్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాటా ్లడుతూ.. .భారతదేశంలోని ప్రజల సమస్యలను తెల్సుకుంటూ,మత విద్వేషాలను రెచ్చగోడ్తున్న బిజేపి పాలనను ఎండగట్టి,భారత ప్రజలను ఒక్కతాటి మీదికి తెవడానికి కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్‌జోడో యాత్రకు నేడు కొత్తూరు నుండి మొదలై పెద్దషాపురం నిర్వహించే సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో మండల ఎస్టీసెల్ అధ్యక్షులు బాస్కం ాయక్,రత్తిరాంతండ గ్రామ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్, నాయకులు అశోక్,కోమురెల్లీ, వెంకన్న నాయక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



# మిత్రుని కుటుంబానికి క్లాస్‌మేంట్స్ ఆర్థికసాయం

__స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 30, ప్రభాతవార్త:__

మండలంలోని మీదికొండ గ్రామంలో తుప్పటిరాజేందర్ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. ఈసందర్భంగా ఆదివారం మృతుడు రాజేందర్ చిన్ననాటి మిత్రులు రూ.25వేలు ఆర్థికసాయంను ఆయన కుటుంబ సభ్యు లకు అందచేసి తమ స్నేహబంధాన్ని చాటారు. కార్యక్రమంలో మిత్రులు ఉపసర్పంచ్ పొన్నం రంజిత్‌గౌడ్, మునిరాజ్, కిరణ్, కుమార్, లక్ష్మణ్, సచిన్, ప్రకాష్, మనోహర్, సురేష్, మల్లేశ్, రవి, నరేందర్, శ్రీనివాస్, దామోదర్, ఇ.కుమార్, అంజయ్య, నరహరి, వడ్లకొండ రాజు, జక్కుల మమత, వడ్లకొండ శోభారాణి, విజయలక్ష్మీ, శ్రీదేవి, కవిత పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి సర్పంచ్ ఆర్థికసాయం

__స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 30, ప్రభాతవార్త:__

మండలంలోని చాగల్లు గ్రామంలోని మాచర్ల చంద్రకళ(50) అనారోగ్య కారణాలతో శనివారం రాత్రి మృతిచెందింది. ఈ సందర్భంగా ఆదివారం జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చాగల్లు గ్రామ సర్పంచ్ పోగుల సారంగపాణి చంద్రకళ పార్థివదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తక్షణ ఖర్చుల నిమిత్తం రూ.2వేల ఆర్థికసాయం అందించారు. సర్పంచ్‌తోపాటు కోఆప్షన్ సభ్యులు యాట వెంకటయ్య, టీఆర్ఎస్ గ్రామశాఖ యూత్ అధ్యక్షులు పొన్న రాజేష్, ఎస్ఎంసీ చైర్మన్ భాస్కుల సమ్మయ్య, కాంగ్రెస్‌నాయకులు చేపూరి ప్రభాకర్, గ్రామసు ్తలు పాల్గొన్నారు.



# కార్తీక మాసం భక్తిభవానికి పవిత్రమైంది

__మహబూబాబాద్,అక్టోబర్ 30,ప్రభాతవార్త__

శివునికి ఎంతో ఇష్టమైనది,కారీ ్తకమాసం ఐనందున భక్తులకు కార్తీక




మాసపూజలు ఎంతో పవిత్రమైనవని స్ధానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్తీకమాస ఆరాధన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరై లక్కిడ్రాను ప్రారంబించి మొదటి లక్కికూపన్ తీసి విజేతను ప్రకటించారు.ఈ కార్యక్రమంలో వైస్ మున్సిఫల్ చైర్మెన్ ఫరీద్,వార్డు కౌన్సిలర్ భోనగిరి గోపిరత్నం,గిరిధర్ గుప్తా, నర్సింహులు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఎల్ఓసీ అందచేసిన నాగపురి కిరణ్

__బచ్చన్నపేట,అక్టోబరు 30, ప్రభాతవార్త:__

మండలంలోని పోచన్నపేట గ్రామానికిచెందిన గద్ద చంద్రయ్య గత కొన్ని రోజులుగా ఎడమకాలునరాల రక్తప్రసరణ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా వారిది పేదకుటుంబం కావడంతో ఎడమకాలు నరాల రక్తప్రసరణ ఆపరేషన్ కోసం టీఆర్ఎస్‌రాష్ట్ర నాయకులు నాగపురి



కిరణ్‌కుమార్‌ను సంప్రదించగా వెంటనే స్పందించిన కిరణ్‌కుమార్ రూ.1.50లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించి బాధిత కుటుంబాన్ని ఎల్ఓసీ పత్రాన్ని శనివారం టీఆర్ఎస్‌రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ అందచేశారు. బాధిత కుటుంబ సభ్యులు సీఎం కేసీఆర్‌కు కిరణ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడా ప్రాంగణం ద్వంసం

## పోలీసులకు ఫిర్యాదు

__తొర్రూరు,అక్టోబర్ 30,ప్రభాతవార్త__

క్రీడా ప్రాంగణం ద్వంసం చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి రమేష్,ఉప సర్పంచ్ దీకొండ యాకన్నలు డిమాండ్ చేశారు.ఆదివారం తొర్రూరు పట్టణంలోని పోలీస్‌స్టేషన్లో ఎస్సై సతీష్‌కు వినతిపత్రం అందచేశారు.అనంతరం వారు మాట్లాడుతూ....వెలికట్టె గ్రామ ప్రభుత్వ సర్వేనెం 130లో ఎకరం నాలుగుంటలతో క్రీడప్రాంగణం తయారుచేయగా కొందరు వ్యక్తులు ద్వంసం చేశారని,ద్వంసం చేసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

### ఈస్‌గాం శివమల్లన్న స్వామి దేవాలయంలో

# కార్తీక మాస ప్రత్యేక పూజలు







**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న స్వామి ఆలయంలో ఈనెల 26వ తేదీ నుండి నవంబర్ 23 వరకు కార్తీక మాస ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని కార్యనిర్వహణాధికారి వేణుగోపాల్ గుప్తా, ఆలయ చైర్మన్ ఇందారపు రాజేశ్వర్‌రావులు ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈనెల 31వ తేదీ సోమవారం రోజున గురుపూ, రుద్రాభిషేకం, నవంబర్ 6 ఆదివారం రోజున శ్రీ లలితా సహస్ర నామస్తోత్రం, నవంబర్ 7 సోమవారం బిల్వార్చన, 8వ తేదీ మంగళవారం రోజున (చంద్రగ్రహణం దృష్ట్యా ఉదయం 8 గంటల ఉండి సాయంత్రం 7 గంటల వరకు ఆలయం మూసివేయబడును) అనంతరం ప్రత్యేక పూజలు, నవంబర్ 13న సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, 14న అన్నపూజ, 19న దీపోత్సవ కార్యక్రమము, 21న రుద్రాభిషేకం, 22న మాస శివరాత్రి సందర్భంగా శ్రీ శివపార్వతుల కళ్యాణము, 25న శివమల్లన్న బోనాలు ప్రారంభం అవుతుందని వారు తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా వేద పండితులు ముద్దు నరహరి శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్తీక మాసము పురస్కరించుకుని నవంబర్ 23 వరకు ప్రతిన్యితము శ్రీ శివమల్లన్న స్వామి వారికి అభిషేకం, అర్చనలు నిర్వహించడం జరుగుతుందని, అభిషేకము చేయించుకొనే భక్తులు రూ. 516 చెల్లించి రసీదు పొందాలని తెలిపారు. అభిషేకం అర్చకులచే చేయబడుతుందన్నారు. ప్రత్యేక పూజలు చేయించుకొనే భక్తులు ప్రతీ పూజకు విడిగా రూ. 151 చెల్లించాల్సి ఉంటుందన్నారు. సామూహిక సత్యనారాయణ వ్రతములో పాల్గొనే భక్తులు నవంబర్ 10లోపు రూ. 501 (ఒక జంట) చెల్లించి రసీదు పొందాలని అదే విధంగా శివపార్వతుల కళ్యాణం చేయించుకొనే భక్తులు (ఒక జంట) రూ. 1116లు చెల్లించి రసీదు పొందాలని కళ్యాణానికి అవసరమైన పూజా సామాగ్రి దేవాలయం నుండి సమకూర్చడం జరుగుతుందన్నారు. కార్తీక దోపోత్సవములో పాల్గొనే భక్తులు ప్రమిదెలు తీసుకుని రావాలని, వత్తులు దేవాలయం నుండి సమకూర్చబడుతుందన్నారు. ప్రత్యేక పూజాలో పాల్గొనే వారు సాంప్రదాయ వస్త్రములు పురుషులు దోవతి, పంచె, కండువా, స్త్రీలు చీరెలు ధరించి రావాలని తెలిపారు. మరిన్న వివరాల కోసం ఆలయ అర్చకులు ఇందారపు సంతోష్ శర్మ (9492436532), జూనియర్ అసిస్టెంటన పీఏవీఎస్. చారి (9866517353) సెల్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# కాగజ్‌నగర్‌లో ప్రారంభమైన ఛత్ పూజలు

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ పట్టణంలోని స్థానిక ఎస్పీయం గార్డెన్‌లో ఆదివారం సూర్యదేవునికి ఛట్ పూజలు కొలనులో ప్రారంభమయ్యాయి. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు కాగజ్‌నగర్‌లో జీవిస్తుంటారు. అందులో భాగంగా భీహార్, రాజస్థాన్ ప్రాంత ప్రజలు ఎస్పీయం క్రీడా మైదానంలో ఛత్ పూజలు నిర్వహించారు. ఇంటివద్ద తిరుబండారాలు తయారు చేసుకుని చెరువు గడలు కొత్త గంపలలో పెట్టుకుని 48 గంటల ఉపవాస దీక్షతో పవిత్రంగా కుటుంబ సభ్యులతో కొలను వద్దకు వచ్చి కొలనులో నిలబడి సూర్యుడు అస్తమించే వరకు ప్రార్థించారు. ఈ పూజల కోసం ఎస్పీయం యాజమాన్యం అన్ని ఏర్పాటు చేసింది. ఆదివారం సాయంత్రం ప్రారంభమైన పూజలు మరుసటి సూర్యుడు ఉదయించే సమయానికి ముగుస్తాయి. మహిళలు ఎంతోభక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు ఉంటు సూర్య భగవానుడికి ప్రత్యేక పూజల చేసి నైవేద్యాలు సమర్పిస్తారు.



కొలనులో నిలబడి పూజలు చేస్తున్న మహిళలు

# పీఆర్‌టియూ టీఎస్ సమావేశం

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ పట్టణంలోని పద్మశాలీ భవన్‌లో నిర్వహించిన పీఆర్‌టియూ టీఎస్ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, రాష్ట్ర అధ్యక్షులు పింగిళ్ శ్రీపాల్‌రెడ్డి, హాజరయ్యారు. ఉద్యోగులు తాను చేస్తున్న సేవా కార్యక్రమాలకు వారికి సమయం ఉన్నప్పుడల్ల సేవా కార్యక్రమాల్లో తమ వంతుగా సహాయ పడుతున్నారని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. ఈ సందర్భంగా పీఆర్‌టియూ టీఎస్ సంఘం నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగల్ శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారం కోసం పీఆర్‌టియూ టీఎస్ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ రెడ్డి, పీఆర్‌టియూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్‌రావు, ప్రకాష్, మంచిర్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇన్నారెడ్డి, శంకర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఉదయ్‌బాబు, భిక్షపతి, పర్స చంద్రశేఖర్, రాజ్‌కమలాకర్‌రెడ్డి, రవికుమార్, స్వామి,దేవాజి, 15 మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



## ఫోటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ పట్టంలోని పెట్రోల్‌పంప్ ఏరియాలో ఇటీవల అనారోగ్యం కారణంగా సీనియర్ ఫోటోగ్రాఫర్ కనుకుంట్ల ఉపేందర్ మృతిచెందారు. ఆదివారం కాగజ్‌నగర్ ఫోటో, వీడియో అసోసియేషన్ సభ్యులు ఉపేందర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఫోటో, వీడియో అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ తమ వంతుగా ఆయన కుటుంబానికి భరోసా కల్పించి నగదు రూపంగా ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ ఫోటో, వీడియో అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు .

## వేములవాడకు బస్సు సర్వీసు ప్రారంభం

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త**

ఆసిఫాబాద్ బస్సు డీపో నుండి వేముల వాడకు నూతనంగా రెండు బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు డీఎం శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7.10 గంటలకు డిపో నుండి వేములవాడకు బస్సు బయల్దేరుతుందని ఈ బస్సు మంచిర్యాల, లక్షెట్టిపేట, గూడెంగుట్ట,ధర్మపురి, జగిత్యాల, కొండగట్టు మీదుగా వేములవాడుకు చేరుతుందని తెలిపారు. తిరిగి అదే బస్సు మధ్యాహ్నా అక్కడి నుండి ఆసిఫాబాద్‌కు వస్తుందన్నారు. మరో బస్సు మహారాష్ట్ర రాజూరా నుండి మధ్యాహ్నాం 3.30 గంటలకు బయల్దేరి ఆసిఫాబాద్ మీదుగా వేముల వాడకు వెళ్తుందని మరుసటి రోజు ఉదయం 6 గంటలకు తిరిగి అక్కడి నుండి డీపోకు వస్తుందన్నారు. ప్రయాణికులు గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రేషన్ డీలర్ల అడహక్ కమిటి ఎంపిక

**ఆసిఫాబాద్,ప్రభాతవార్త**

ఆసిఫాబాద్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అడహక్ కమిటిని ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రేగుంట కేశవరావు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అడహక్ కమిటి కన్వీనర్‌గా సీహెచ్ తిరుపతి, కోకన్వీనర్‌గా పాండురంగ, ప్రభాకర్, జనార్ధన్,జే.పాండురంగ,భాస్కర్, రమాదేవిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. పూర్తిస్థాయి మండల కమిటిని నవంబర్ 2న పట్టణంలోని బీసి సంక్షేమ సంఘం కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి కమిటిని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన రేషన్ డీలర్లు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రేషన్ డీలర్లు ఆత్మారావు, పాండురంగ, తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్న రేషన్ డీలర్లు





మంచిర్యాల వార్త

# హాస్టల్ విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

**లక్షెట్టిపేట, ప్రభాతవార్త**

లక్షెట్టిపేట పట్టణంలో సీఎస్ఐ రైడల్ హాస్టల్ విద్యార్థులకు శీతాకాలం కావడంతో చలి తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల అది గమనించిన కొండ ఫ్రాన్సిస్ తన వంతు సేవా కార్యక్రమం చేయడానికి ముందుకు వచ్చి మానవత చాటుకున్నాడు. లక్షెట్టిపేట పట్టణానికి చెందిన కొండ ఫ్రాన్సిస్ అతని కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం రోజున లక్షెట్టిపేట సిఎస్ఐ చర్చిలో సుమారు 90 మంది విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం చర్చి పాస్టర్ వారి సంఘ సభ్యులు వారి కుటుంబాన్ని అభినందించడం జరిగింది.



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాగజ్‌నగర్, పెట్రోల్‌పంప్ 1994-95 సంవత్సరం పదో తరతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలను చదువు నేర్పిన గురువులతో పంచుకున్నారు. అందరూ ఒకేచోట కలువడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం పాఠాలు బోధించిన గురువులను శాలువాతో స్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**లోకేశ్వరం, ప్రభాతవార్త :**

17 సంవత్సరాల క్రితం విద్యార్థి రోజులలో చదివిన చదువులు, ఆడిపాడిన ఆటలు, పాటలు చిలిపి చేష్టలు, జీవితంలో ఏనాటికి చెరగని మధురానుభూతులని పలువురు పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. లోకేశ్వరం మండలంలోని మన్మద్ గ్రామ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2004-2005 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు 17 సంవత్సరాల తర్వాత కలిసిన సందర్భంగా అపూర్వ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆటపాటలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మొట్టమొదటగా గురువుల పాదాలకు నమస్కరించి ఆశీర్వాదాలు స్వీకరించారు. అనంతరం పలువురు విద్యార్థులు మాట్లాడుతూ.. మొదటి గురువులైన తల్లితండ్రులు తమ పిల్లలకు జన్మనిచ్చి లోకానికి పరిచయం చేస్తారు. కాని ఏ స్వార్థం ఆశించకుండా.. ఉపాధ్యాయులు మాత్రమే ఈ అనంత విశ్వంలో బతకడానికి ఎక్కడోపుట్టి ఎక్కడో పెరిగి పాఠశాలకు వచ్చిన ప్రతీ ఒక్క విద్యార్థిలో ప్రతిభ, మేధాశక్తులను గుర్తించి విద్యాబుద్దులను నేర్పి ప్రయోజకుల్ని చేసి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తారు. తాము విద్యాబుద్దులు నేర్పిన పిల్లలు ఉన్నత స్థాయిలో స్థిరపడితే తాను ఏదో పొందినంతగా గర్వపడతామన్నారు. ఏం చేసినా గురువుల ఋణాన్ని తీర్చుకోలేమని గురువులకు జ్ఞాపికలను అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం అప్పటి తీపి జ్ఞాపకాలను, చిలిపి చేష్టలను, గుర్తుకు చేసుకుని ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆయా గ్రామాల పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బాసరలో సీఐటియూ మండల మహాసభ

**బాసర,ప్రభాతవార్త**

బాసర మండల కేంద్రంలోని ఎస్సీ సంఘ భవనంలో సీఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మన సురేష్ ఆధ్వర్యంలో ఆదివారం మహాసభ నిర్వహించారు. కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని, అంగన్వాడి ఆశావర్కర్లకు కనీసం పీఆర్సి పెంచలేదని బొమ్మన సురేష్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల అవసరాలకు తగిన విధముగా పీఆర్సిలను పెంచడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సతీష్, సహాయ కార్యదర్శి అరుణరాణి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీని ఆదరించాలి : డిపో మేనేజర్ సాయన్న

**నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :**

ప్రయాణీకులు ఆర్టీసీని ఆదరించి లాభాల బాటలో పయనించేలా చూడాలని డిపో మేనేజర్ సాయన్న అన్నారు. పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని నిర్మల్ డిపో నుంచి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి ప్రయాణీకుల సౌకర్యార్థం ప్రతప్యేక బస్సు సర్వీసును ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రతీరోజు నిర్మల్ నుంచి బయలుదేరి ఆర్మూర్ నవసిద్దులగుట్ట, ధర్మపురి, కొండగట్టు మీదుగా వేములవాడకు చేరుకుంటుందని తెలిపారు. టూరిజం ప్యాకేజీగా పెద్దలకు 700, పిల్లలకు 300 రూపాయలను టికెట్ ధర నిర్ణయించినట్లు తెలిపారు. కార్తీక సోమవారం రోజున కదిలి శ్రీ పాపహరేశ్వర ఆలయానికి ప్రత్యేక బస్సును నడుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శ్రీ రాజన్న ఆసుపత్రిలో ఉచిత ఆరోగ్య సేవలు

**లోకేశ్వరం, ప్రభాతవార్త :**

గత సంవత్సర కాలం నుంచి 24 గంటలు అందుబాటులో ఉంటూ మండల వాసులకు ఆరోగ్య సేవలు అందిస్తూ.. మండల ప్రజల అభిమానాన్ని చూడకోరుతున్న శ్రీ రాజన్న ఆసుపత్రి యాజమాన్యం మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇప్పటికే అత్యాధునిక పరికరాలతో ఎక్స్‌రే, బీపీ, షుగర్, ఈసీజీ, ఆక్సీజన్, గుండెపోటు సంబంధిత వ్యాధులకు ట్రోఫిన్-1 ఎముకలు విరిగిన వారికి ఎమర్జెన్సీ సర్వీస్‌లతో ప్రతీ గురువారం ఎలాంటి ఫీజు లేకుండా ఉచితంగా వైద్య సేవలు, ప్రతీ శుక్రవారం మహిళల కొరకు స్త్రీ వైద్య నిపుణురాలిచే ప్రత్యేక చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. కార్డియాలజిస్టు డాక్టర్‌చే గుండె సంబంధిత వ్యాధులకు చికిత్సలు అందిస్తున్నారు. తాజాగా ఆదివారం టుడిఈకో సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం మాట్లాడుతూ.. మండల ప్రజలకు సేవలు అందించడం పట్ల తమకు ఎంతో సంతోషంగా ఉందని, ప్రజల ఆశీస్సులతో రానున్న రోజులలో మరిన్ని సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, ఆసుపత్రి యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసంలో వేములవాడకు ప్రత్యేక బస్సులు

**నిర్మల్, ప్రభాతవార్త :**

కార్తీకమాసం పురస్కరించుకుని శివక్షేత్రమైన వేములవాడకు ఎక్స్‌ప్రెస్ బస్సు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ సాయన్న తెలిపారు. ఈ బస్సు ప్రతీరోజు నిర్మల్ బస్టాండ్ నుంచి ఉదయం 9 గంటలకు బయలుదేరి ఆర్మూర్‌లోని సిద్దులగుట్ట, ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామి ఆలయం, కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం చూయించి వేములవాడకు సాయంత్రం 7.45 నిమిషాలకు చేరును. తిరిగి మరుసటి రోజు ఉదయం 9 గంటలకు వేములవాడ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 12.30 నిమిషాలకు చేరుకుంటుంది. పోను, రాను బస్సు చార్జీలు పెద్దలకు 700 రూపాయలు, పిల్లలకు 350 రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినయోగపర్చుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్లు ఐ.రాజశేఖర్, శ్రీకర్, కంట్రోలర్‌లు పాల్గొన్నారు.

## వాహనదారులు సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలి

**జన్నారం, ప్రభాతవార్త :**

వాహనదారులు వాహనానికి సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలని జన్నారం ఎస్ఐ పోచంపల్లి సతీష్ అన్నారు. మండల కేంద్రంలోని స్టేట్‌బ్యాంక్ వద్ద స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాహన చోదకులు వాహనానికి రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ పేపర్లు ఖచ్చితంగా కలిగి ఉండాలని, లేకుంటే వాహన యజమానులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితులు వస్తాయని తెలిపారు. అలాగే వాహనాలను మైనర్లకు ఇవ్వడం కూడా మంచిది కాదని, ఏమైనా అనుకోకుండా ఇబ్బందులు కలిగితే వారి భవిష్యత్తుకు నష్టం జరిగే అవకాశాలు ఉంటాయని, అందుకే మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 3వ జిల్లా మహాసభలు విజయవంతం

**బాసర, ప్రభాతవార్త**

బాసరలో సంఘం జిల్లా అధ్యక్షురాలు బల్లూరి రజిత ఆధ్వర్యంలో జరిగిన మహాసభలో గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవడం జరిగింది. ప్రధానంగా పోడు భూముల పట్టాల కోసం పోరాటాలు నిర్వహించాలని, పట్టాలు ఇవ్వడంలో కేసిఆర్ ప్రభుత్వం కాలయాపన చేస్తే ఊరుకునేది లేదని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మిగులు భూములు పంపిణి చేయాలని, భుస్వాములు కబ్జా చేసుకున్నటువంటి ప్రభుత్వ భూమిని పేదలకు ఇవ్వాలని, ఉపాధి హామీలో 200 రోజులు పని నిదాలు కల్పించాలని, రోజుకు రూ. 600 వందల రూపాయల కూలీ చెల్లించాలని మహాసభ డిమాండ్ చేసింది. అనంతరం నూతన జిల్లా కమిటిని ఎన్నుకోవడం జరిగింది. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్, సీఐటియూ జిల్లా కార్యదర్శి బొమ్మన సురేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి టాకూర్ తిరుపతి, అధ్యక్షులు ఇప్ప లక్ష్మణ్, కోశాధికారి నాగేల్లి నర్సయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గైని మురళీ మోహన్, జిల్లా కమిటి సభ్యులు కృష్ణదాస్, టి.ముత్తన్న, చిట్యాల శంకర్, ఉపాధ్యాక్షులు నారాయణ, నాయకులు బి.సత్యనారాయణ, అకొండపేట్ గ్రామ సర్పంచ్ దుర్గం పోశలింగం, తదితరులు పాల్గొన్నారు.

## బాసరలో భక్తుల రద్దీ

**బాసర,ప్రభాతవార్త**

నిర్మల్ జిల్లాలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో ఆదివారం సెలవు దినం, కార్తికమాసంతో పాటు వీకెండ్ కావడంతో తెలుగు రాష్ట్రాల నుండి కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి దర్శించుకుఇన మొక్కులు తీర్చుకున్నారు. పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అనంతరం అమ్మవారి దర్శనానికి క్యూలైన్‌లో భక్తులు బారులు తీరారు. భక్తులతో బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయం కిటకిటలాడింది. చిన్నారులకు అక్షర క్షాకర పూజలకి, దర్శినానికి భక్తులు బారులు తీరారు.

# ప్రైవేటు ఎలక్ట్రీషియన్ల సేవలు సమాజానికి ఎంతో అవసరం

*తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 30*

ఇళ్లలో ఏదైనా విద్యుత సమస్య ఏర్పడినపుడు ప్రజలు ప్రవైటు ఎలక్ట్రీషియన్లకు సమాచారం ఇస్తే వారు వెంటనే వచ్చి సమస్యను అక్కడిక్కడే పరిష్కరిస్తారని వారి సేవలు ఎంతో అమోఘమని, వారి సేవలు సమాజానికి ఎల్లపుడూ అవసరపడుతూనే ఉంటాయని తల్లాడ ఎస్ఐ పి సురేష్ అన్నారు. ఆదివారం మిట్టపల్లిలో ప్రేవేటు ఎలక్ట్రీషన్ల తల్లాడ మండల సమావేశం మండల అధ్యక్షులు నాగుల మీరా అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఎస్ఐ మాట్లాడుతూ



సమాజంలో ప్రవేటు ఎలక్ట్రీషియన్ల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. విధి నిర్వహణలో ఎంతో మంది ప్రవేటు ఎలక్ట్రీషియన్లు ప్రాణాలు కోల్పోయారని, వారికి సంఘాల ద్వారా ఇన్సు రెన్స్ చెల్లి ంచుకుని ఆ కుటుంబాలను ఆదుకునే విధంగా సంఘాలు ఏర్పడడం సంతోషకరమన్నారు. ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు సోమా కొండల్‌రెడ్డి మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేసారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు, కమ్యూనిటీ హాల్ , ఇన్సు రెన్స్, పిఎఫ్ తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. అనంతరం ఎస్ఐ చేతులమీదుగా గుర్తింపుకార్డులను పంపిణీచేసారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల సేవలు వెలకట్టలేనివి

*తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 30*

గ్రామాల్లో గ్రామీణవైద్యులు నిరంతరం అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని ప్రముఖ ఈఎన్‌టి వైద్యులు డాక్టర్ ప్రవీణ్ తెలిపారు. ఆదివారం తల్లాడలో జరిగిన తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మండల సర్వసభ్య సమావేశం అనంతరం జరిగిన శిక్షణలో ఆయన చెవి, ముక్కు, గొంతులకు సంబందించిన పలు అంశాలను వివరించి గ్రామీణ వైద్యులకు తగు సూచనలు చేసారు. వైద్య సదుపాయాలు ఎంత మెరుగుపడినప్పటికీ గ్రామాల్లో గ్రామీణ వైద్యుల



పాత్ర చాలా కీలకం అన్నారు. గ్రామీణ ప్రజలను చైతన్యపరచడంతోపాటు వారికి తక్షణ వైద్యం అందించేది గ్రామీణ వైద్యులన్నారు, ముఖ్యఅతిధిగా హాజరైన సంఘ వ్యవస్థాపకులు చల్లగుండ్ల రాంబాబు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు ఐక్యంగా ఉండి ఎప్పటికపుడు తమ సమస్యలను పరిష్కరించుకోవడంతోపాటు తమను నమ్మి ప్రాథమికవైద్యం కోసం వచ్చే వారికి వైద్యసహాయాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాచబంటి లక్ష్మణరావు, వంగమాగౌడ్, మండల అధ్యక్ష కార్యదర్శులు కిన్నెర వెంకటేశ్వర్లు, మొల నరసింహారావు, నాయకులు శ్రీనివాసరావు, అప్పారావు, అనంతరాములు, శ్రీను, పాషా, బాబు, సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ ప్రవీణ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.

## ఉద్యమనేత మానవతారాయ్ జన్మదిన వేడుకలు

*కల్లూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త*

టీపీసీసీ అధికార ప్రతినిధి, నిరుద్యోగ జేఏసి చైర్మన్, ఉద్యమనేత కోటూరి మానవతారాయ్ జన్మదిన వేడుకలను ఆదివారం పట్టణ ప్రధాన కూడలి నందు మండల కాంగ్రెస్ పార్టీ నేతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మానవతారాయ్ విద్యార్థి దశ నుంచే ఎన్నో సమస్యలపై పోరాటాలు చేసి ఉద్యమనేతగా ఎదిగారన్నారు. అంచలంచెలుగా తన రాజకీయ ప్రస్తావాన్ని కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీలో కీలకమైన పాత్రలు పోషిస్తూ పార్టీ బలోపేతానికి



నిరంతరం కృషిచేస్తున్న మానవతారాయ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి భూక్యా శివకుమార్ నాయక్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి దామాల రాజు, సీనియర్ నాయకులు గునుకుల ఈశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి వణుకూరి నరసింహారెడ్డి, మైనార్టీ మండల ప్రధాన కార్యదర్శి షేక్ బాజి, మైనార్టి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ జానీపాషా, బీసీ సెల్ మండల అధ్యక్షులు పాసం నాగేశ్వరరావు, యనమల నర్సి రెడ్డి, కర్నాటి అప్పిరెడ్డి, తేళ్లూరి లాలయ్య, పుట్టబంతి భద్రాచలం, పాగా బాబురావు, తాళ్ళ కృష్ణ, కిసాన్ కాంగ్రెస్ మండల నాయకులు గుగులోత్ కృష్ణ, ఆదినారాయణ, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి వృధాగా పోతున్న నీరు

*కల్లూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త*



కల్లూరు పట్టణ పరిధిలోని ఎన్‌ఎస్‌పి ఆఫీస్ వద్ద గత మూడు రోజులుగా మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి నీరు వృధాగా పోతుంది. దీంతో ఆ ప్రాంతమంతా బురదమయమై వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందులకు గురిచేస్తుంది. సమస్య పట్ల మిషన్ భగీరథ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైప్‌లైన్‌కు మరమ్మత్తులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎంపిపి

*తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 30*



మండల పరిదిలోని అన్నారుగూడెంలో శెట్టి లక్ష్మీనారాయణ-రాణి దంపతుల కుమార్తె శెట్టి దీపికకు పుష్పాలంకరణ, వారి కుమారుడు సాత్విక్‌కు పంచ కట్టు వేడుక అన్నారుగూడెం మహాలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. నిండూనూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సొసైటీ డైరక్టర్ గోవిందు శ్రీనివాసరావు, తెరాస పార్టీ మండల నాయకులు మారెళ్ల ఉపేందర్, నా ్యయవాది పులి నరసింహారావు, నాగేశ్వరరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నీలాద్రీశ్వరస్వామి ఆలయంలో డిఇఓ ప్రత్యేక పూజలు



*పెనుబల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా విద్యాశాఖాధికారి ఇ. సోమశేఖర శర్మ ఆదివారం మండల పరిధిలోని నీలాద్రిలో గల శ్రీ నీలాద్రీశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ మేనేజర్ పి.వి. రమణ డిఇఓను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంఇఓ సత్తెనపల్లి సత్యనారాయణ, పిఆర్‌టియు స్టేట్ అసోసియేట్ బజ్జూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## యడ్ల బంజర గ్రామంలో నేత్రదానం

*పెనుబల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త*



మండల పరిధిలోని యడ్ల బంజర గ్రామానికి చెందిన అర్చన వెంకటేశ్వరరావు (57) ఆదివారం అకాల మరణం చెందారు. ఈ సందర్భంగా ఆయన రెండు నేత్రాలను కుటుంబ సభ్యులు నేత్రదానం చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి వియం. బంజర్ శ్రీ రాజసాయి మందిన నిర్వాహకులు అభినందనలు తెలిపారు

## నేడు ఎంపీడీవో సిలార్ సాహెబ్‌కు సన్మానం

*కామేపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ సిలార్ సాహెబ్ మక్కా (ఉమ్రా) యాత్రకు వెలుతున్న శుభ సందర్భంగా సోమవారం ఉదయం 11గంటలకు కొత్త లింగాల ధనలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో సన్మానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల ప్రజా పరిషత్ అధికారులు ఆదివారం తెలిపారు. ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొని ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని వారు కోరారు.

## హరితహారంలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యం

*కామేపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:*



మొక్కల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కామేపల్లి మండలం ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ కోరారు. హరితహారం లో భాగంగా పంచాయితీలో నాటిన మొక్కలకు ఆదివారం రక్షణ కవచాలను ఏర్పాటు చేశారు. హరితహారంలో ముచ్చర్లను అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. మానవాళి మనుగడకు మొక్కలేమూలధారం అన్నారు. మొక్కల సంరక్షణ సామాజిక బాధ్యత అన్నారు. అనంతరం ఉపాధిహామీ పథకం నిధుల ద్వారా నిర్మించిన రహదారుల నాణ్యతకు సంబంధించి చేపట్టిన తనిఖీలను ఆమె పరిశీలించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది అనంతరాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్వీట్లు పంపిణీ





*కామేపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:*

ఏఐబిఎస్ఎస్ జాతీయ కోశాధికారి భట్టు వెంకన్న జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకొని తమదైన శైలిలో మాట పాటల ద్వారా సతీసమేతంగా విచ్చేసి విద్యార్థులను వెంకన్న అలరించారు. పిల్లలకు సమాజం పట్ల అవగాహన కల్పించారు. పుస్తకాలు, స్వీట్స్ పంపిణీ చేశారు. అన్నదానం కూడా నిర్వహించారు. రాష్ట్ర సంస్కృతిక కార్యదర్శి భట్టు నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు విద్యారంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. బావి జీవితాన్ని బంగారు మాయం చేసుకోవాలని అన్నారు. సేవాపరులు ఆల్ ఇండియా బంజారా సేవాసంఘ్ జాతీయ అధ్యక్షులు, మాజీ మంత్రి అమర్సింగ్ తిలవత్, మాజీ ఎమ్మెల్యే కిషన్ చవాన్, రక్షక భటులు రవి, వెంకన్నకు శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం శాలువాతో స్కరించి సేవలను కొనియాడారు.

# వైరాలో ప్రభుత్వ గుట్టను కాపాడాలి

## -ప్రభుత్వ గుట్ట రిజిస్ట్రేషన్‌లు రద్దు చేయాలి-వైరా ప్రభుత్వ గుట్టను పరిశీలించిన సిపిఐ బృందం



వైరా,అక్టోబర్30,ప్రభాతవార్త: ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో ఉన్న ప్రభుత్వ గుట్ట ఆక్రమణకు అవుతుందని ఆ గుట్టను కాపాడాలంటూ సిపిఐ నాయకులు బృందం ఆదివారం మున్సిపాలిటీ పరిధిలో 5వ వార్డులో ఉన్న గుట్టను సందర్శించి ఆక్రమిత ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోతు విజయబాయ్ మాట్లాడుతూ ప్రభుత్వ గుట్టను ఆక్రమించి తప్పుడు ధృవపత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఒక రిజిరస్టేషన్ డాక్యుమెంటులో ఉన్న భూమి కంటే ఎక్కువ భూమిని ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని ఆమె ప్రశ్నించారు. అప్పటి మున్సిపాల్ కమీషనర్‌గా విధులు నిర్వహించిన వెంకటస్వామి 277.5 గజాలు ఉన్న భూమిని 709.5 గజాలుగా మున్సిపాలిటీ పరిధిలో ముటేషన్ ఇచ్చి ఆ ప్రభుత్వ గుట్టకు రిజిస్ట్రేషన్ చేయడానికి కారకుడు అయ్యాడని ఆయనపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన ప్రభుత్వ అధికారులే ఆక్రమదారులకు అండగా నిలుస్తున్నారని, అలాంటి అధికారులపై జిల్లా కలెక్టర్‌ను కలిసి గుట్ట ఆక్రమణ జరిగిన తీరును వివరించి వినతిపత్రం అందిస్తామనానననరు. ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణకు గురికాకుండా 98 సర్వే నెంబర్‌లో ఉన్న ప్రభుత్వ గుట్టను కాపాడి రెవెన్యూ అధికారులు వెంటనే హద్దులు ఏర్పాటు చేయాలని, గుట్టను రిజిస్ట్రేషన్ చేయించిన వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమి రిజిస్ట్రషన్ రద్దు చేయాలన్నారు. సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూములకు రక్షణ లేకఉండా పోయిందని ఎవరికి వారే అందినకాడికి భూములను దోచుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా వైరా మున్సిపాలిటీలో ప్రభుత్వ గుట్ట ఆక్రమణకు కారకులు ఎవరైనా వదిలిపెట్టకుండా వారిపై చర్యలు తీసుకోవాలని ఎన్నో సంవత్సరాల నుండి ఉన్న ప్రభుత్వ గుట్టను ఎలా రిజిస్ట్రేష్ చేస్తారని ఆయన ప్రశ్నించారు. మున్సిపాలిటీ పరిధిలో తప్పుడు ధృవీకరణ పత్రాలతో గుట్టను రిజిస్ట్రేషన్ చేశారని, ఆ రిజిస్ట్రేషన్‌కు అప్పటి మున్సిపాల్ కమీషనర్ వెంకటస్వామి కారణమని ఆయన అన్నారు. ఎందుకంటే వెంకటస్వామి డాక్యుమెంట్‌లో ఉన్న భూమి కంటే ఎక్కువ ఉన్న భూమికి మున్సిపాలిటీ నుంచి ముటేషన్ ఇచ్చి ప్రభుత్వ గుట్టను రిజిస్ట్రేషన్ చేయడానికి ప్రధమ కారకుడు అని ఆయన ఆరోపించారు. అదేవిధంగా మరోపక్క గుట్టను రూ.18లక్షలకు ఓ మహిళలకు విక్రయించారని, అదేవిధంగా మరో వ్యాపారస్థుడు తన ఇంటి ప్రక్కన ఉన్న గుట్టను పగులగొట్టి ఆక్రమణ చేశాడని, పగొలగొట్టిన రాల్ళు గుట్టుగా బయటికి తరలించారు. ఇలా ప్రతిఒక్కరూ గుట్ట చుట్టూ ఉన్న భూమిని ఆక్రమించుకఉంటూ పోతే ప్రభుత్వ భూములు ఎక్కడ మిగులుతాయని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని పూర్తిస్థాయిలో వైరాలోని ప్రభుత్వ గుట్టను కాపాడాలని గుట్టల హద్దులు ఏర్పాటు చేయాలని, తప్పుడు రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి రాఘవరావు, బండారుపల్లి ముత్తయ్య, గారపాటి అశో, కొండా రామకృష్ణ, తిరుమలయ్య, దొబ్బల క్రిష్ణయ్య, మాచర్ల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# మాదారంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం



కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 30 సింగరేణి మండలం మాదారం పంచాయతీలో ఆదివారం డోలమైట్ మైన్ సిఎస్ఆర్ నిదులతో మంజూరైన సిసి రోడ్లను సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోలమైట్ మైన్ సిఎస్ఆర్‌నిదులతో మాదారం పంచాయతీలో సుమారు రూ. 20లక్షల వ్యయంతో సిసిరోడ్డు పనులను చేపట్టినట్లు చెప్పారు. పంచాయతీలో ఇంకా మిగిలి ఉన్న అంతరరహదారులకు ఆరునెలల లోపు పూర్తిగా సిసి రోడ్లు ఏర్పాటుచేస్తామన్నారు. పంచాయతీ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తున్నానని పంచాయతీలో అభివృద్ధి పనులకు అన్ని రాజకీయ పార్టీల సహకారం ఇవ్వడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి పనులకు గాను ఇప్పటికే రెండు పర్యాయాలు ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైందని తెలిపారు. ప్రధానంగా పంచాయతీలో సీజనల వ్యాదులు ప్రబలకుండా క్రమం తప్పకుండా పారిశుద్య పనులు నిర్వహించటంతో పంచాయతీ పాలకవర్గం విజయవంతం అయిందన్నారు.

# నిరుపేద వృద్ధులకు, విద్యార్థులకు సహకారం అందిస్తాం

## జివి మాల్ నిర్వాహకులు గుర్రం శ్రీనివాసరావు, సీతాకుమారి

వైరారూరల్,అక్టోబర్30,ప్రభాతవార్త: నిరుపేద వృద్ధులకు, విద్యార్థులకు సహాయం చేయడానికి ఎల్లవేళలగా సహకారం అందించ డానికి సిద్ధంగా ఉన్నామని జివి మాల్ నిర్వాహకులు గుర్రం శ్రీనివాసరావు, సీతాకుమారి తెలిపారు. గుర్రం విశిష్ట వర్ధంతిని పురస్కరించు కొని విశిష్ట ఫౌండేషన్ ద్వారా రూ.15వేలు విలువ చేసే వివిధ కార్యక్రమాలను చేయడంలో వైరా మండలంలోని పుణ్యపురం గ్రామానికి చెందిన తండ్రి లేని విద్యార్థిని కాలసాని కీర్తికి సిరిపురం ఉన్నత పాఠశాలకు వెళ్లడానికి పడుతున్న ఇబ్బందులు తాటిపూడి ఉపాధ్యాయులు పెనుగొండ ఉపేంద్రరావు ద్వారా విషయాన్ని తెలుసుకొని రూ.6వేలు విలువ చేసే సైకిల్‌ను బహూకరించారు. అనంతరం గొల్లపూడి వృద్ధాశ్రమంలో నిర్వాహకుల కోరిక మేరకు వారికి అవసరమైన రూ.6వేలు విలువ చేసే మైక్‌సెట్‌తో పాటుగా వృద్ధులకు అవసరమైన మఫ్లర్స్ అందించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుర్రం శ్రీనివాసరావు,




సీతాకుమారి, లీలా లాస్య, పెనుగొండ ఉపేంద్రరావు, ముదిగొండ హరిబాబు, ఆశ్రమ నిర్వాహకులు సిహెచ్.నర్సింహారావు, మహిళలు, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సిఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

వైరా,అక్టోబర్30,ప్రభాతవార్త: వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వైరా ఎమ్మెల్యే రాములునాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలోని గొప్ప వ్యక్తిగా నిలిచారని అన్నారు. నిరుపేదలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, అనారోగ్యంతో బాధపడే వారికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రైతుబంధు, దళితబంధు లాంటి సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, ప్రజాప్రతినిధులు, అధికారులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేడు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 30 సింగరేణి మండల పరిధిలోని పలు గ్రామ పంచాయతీలలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ సోమవారం శంకుస్తాపన చేయనున్నట్లు మం డల ఎంపిటిసిల సంఘ అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్ అన్నా రు. మండల పరిదిలోని గేటుకారే పల్లిలో ఆదివారం ఆయన మాట్లా డుతూ దుబ్బతండా ఎంపిటిసి పరిదిలో సుమారు రూ. 50లక్షల నిదులతో ఏర్పాటుచేయనున్న సిసి రోడ్లు, ఇతర పనులను ఎంఎల్ఏ ప్రార ంబి స్తారన్నారు. కొత్త కమ లాపురం, పాతకమలాపురం, గేటుకారేపల్లి, రేగులగూడెం గ్రామాలలో ఈ రోడ్ల నిర్మాణాలు చేపడ తారన్నారు. సింగరేణి మం డలంలో అనేక పంచా యతీలలో ఇటీవల కాలంలో ఎంఎల్ఏ నిదుల నుండి పలు పనులను చేపట్టినట్లు చెప్పారు ఈ కార్యక్రమాలకు తెరాస నాయకులు,కార్యకర్తలు అదిక సంఖ్యలో హాజరుకావాలని అన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 30 సింగరేణి మండలం గేటుకారేపల్లికి చెందిన తెరాస సీనీయర్ నాయకులు చెరుకూరి వెంకటయ్య తల్లి లచ్చుమ్మ మృతి చెందడంతో ఆదివారం వైరా శాసనసభ్యులు లావుడా య రాములునాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి



పూలతో నివాళులర్పించి కుటుంబసభ్యులకు ప్రగాడ సానుబూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు, ఎంపిపి మాలోతు శకుంతల, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాస్, సొసైటీ చైర్మ్‌న్ దుగ్గినేని శ్రీనివాసరావు, నాయకులు ముత్యాల సత్యనారాయణ, అడ్డగోడ అయిలయ్య, సాయిన్ని తిరుపతయ్య, గుడిపూడి నరసయ్య, ఇమ్మడి తిరుపతిరావు, మండల రైతుబంధు కన్వీనర్ గుగులోతు శ్రీనునాయక్, మండల ఎంపిటిసిల సంఘ అధ్యక్షులు దారావత పాండ్యానాయక్, సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, సర్పంచ్‌లు మాలోతు కిషోర్, ఆదినారాయణ, ఎండి హనీఫ్, భూక్యా రాంకిషోర్‌నాయక్, మండల పార్టీ ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల, మైనార్టీ సెల్ అద్యక్షులు మజీద్‌పాషా, మండల యూత అద్యక్షులు ఎర్రబల్లి రఘు, షాదిఖానా చైర్మన్ షేక్ షఫీ,మండల ఎస్‌సి సెల ఉపాద్యక్షులు నాగేంద్రబాబు, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్‌పాషా, బానోతు వీరన్న (చక్రం), జాలా సాంబ, జూపెల్లి రాము, కె కమలాకర్, ఎం నాగేశ్వరరావు,తొగర శ్రీను, మల్లేష్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆవరణలో పచ్చని చెట్ల నరికివేత

**మొదటిపేజీ తరువాయి...**



వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని చందనాపూర్ గ్రామంలో గల జెడ్పిహెచ్ ప్రభుత్వ పాఠశాల్లో గత 20సంవత్సరాలను నుంచి ఏపుగా పెరిగి విద్యార్థులకు స్వచ్ఛమైన పర్యావరణంతో పాటు విద్యార్థులకు మంచి నీడను ఇస్తున్నాయి. అయితే ఈ పలు చెట్లను పూర్తిస్థాయిలో నరికివేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొప్ప సంకల్పంతో హరితహారం కార్యలక్రమంను చేపడుతూ ప్రతి సంవత్సరం లక్షల మొక్కలను నాటుతుంది. అయితే ఈ గొప్ప కార్యక్రమంలో పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు పాలుపచుకుంటున్నారు. కానీ రామగిరి మండలంలోని చందనాపూర్ గ్రామంలో గల జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల్లోని పలువురు, అధికారులు, పలువురు నాయకులు కలిసి వారి అనాలోచిత నిర్ణయాలతో నరికివేసినట్లు పలువురు గ్రామంలోని పర్యవరణ ప్రేమికులు గుసగు సలాడుకోవడం జరుగు తుంది. దీనిపై ఆ పాఠశాల ప్రధానో పాధ్యా యులు శ్రీనివాస్‌తో మాట్లాడగా ప్రభుత్వం ప్రవేశపెట్టి మనఊరు మనబడి పథకంలో మంజూరైన నిధులతో డ్రైనింగ్ హాల్ నిర్మాణంకు పాఠశాల అభివృద్ధి కమీటి చైర్మెన్ నిర్ణయంతో నరికివేయడం జరిగిందన్నారు. అదే విధంగా దీనిపై పూర్తి సమాచారంకు సర్పంచ్ శంకర్‌తో మాట్లాడగా పాఠశాల అభివృద్ధి చేయడంలో భాగంగా నూతనంగా మంజూరైన నిధులతో కొత్త బ్లిడింగ్ నిర్మాణంకు చెట్లు అడ్డుగా ఉన్నాయని దీనిపై పాఠశాల సిబ్బందిని నిర్ణయం తీసుకొని నరికివేయడం జరిగిందన్నారు. అదే విధంగా చెట్ల నరికివేతకు సంబంధించి పర్మిషన్ ఓ ఏఈ ఇవ్వడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. అదే విధంగా ఈ పచ్చని చెట్లు 20ఏళ్లుగా ఉన్నవి ఈ చెట్ల నరికివేతపై సంబంధిత ఎంఈఓ సంపత్ రావును వివరణ అడుగగా పాఠశాల్లో నూతన డ్రైనింగ్ హాల్ నిర్మాణంకు నరికివేయడం జరిగిందని, అదే విధంగా నరికివేతకు సంబంధించిన ఓ ఏఈ పర్మిషన్ ఉన్నదని తెలిపారు. అయితే ఈ చెట్ల నరికివేతకు సంబంధించిన వివరాలను ముగ్గురిని అడుగగా ఒక్కొక్కరు ఒక్కొక్క సమాధానం చేప్పడంలో అనేక అనుమానాలకు తావిస్తోంది. అయితే ఈ పాఠశాల్లో అనేకమైన విశాలమైన స్థలం ఉండగా ఒక చెట్లు ఉన్న ప్రదేశంలోనే నూతన నిర్మాణం అని సాకుతో నరికివేతపై అనేక అనుమానాలను గ్రామంలోని వారు, పర్యావరణ ప్రేమికుల్లోంచి గుసగుసలు వెలువడుతున్నాయి. మరీ దీనిపై సంబంధిత అధికారులు పర్మిషన్లు ఉన్నాయా, ఎవరు పర్మిషన్ ఇచ్చారో, ఈ నరికివేతతో వెలువడుతున్న అనుమానలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకే

**పాలకుర్తి, ప్రభాతవార్త.**



మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై పోలీసులు కొరడా ఝుళిపించారు. ఆదివారం రాత్రి బసంతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టోల్ ప్లాజా వద్ద ఆకస్మికంగా బ్రీత్ ఆనలైజర్‌లతో తనిఖీలు చేపట్టారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేయడంతోపాటు వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సిఐలు ప్రదీప్ కుమార్, అనిల్ కుమార్‌లు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతోపాటు జైలు శిక్ష తప్పదని అన్నారు. మద్యం మత్తులో వాహనాలను నడపడం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇందులో ఎంతో మంది మరణిస్తుండగా, క్షతగాత్రులు కూడా అవుతున్నారని అన్నారు. వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని అన్నారు. పెద్దపల్లి సబ్ డివిజన్ పరిధిలో ప్రతినిత్యం బ్రీత్ అనలైజర్ల ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. రవాణా శాఖ నిబంధనలు ఖచ్చితంగా పాటించాల్సిందేనని అన్నారు. ఆకస్మిక తనిఖీలలో ఎస్ఐలు మహేందర్, శివానీ, రవీందర్‌తోపాటు సిబ్బంది ఉన్నారు.

# ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగ బాధితుల విషయంలో అఖిల పక్షం చేసింది ఏమిటి?

**- బాధితులకు సమాధానం ఇవ్వాలి - సిపిఐఎంఎల్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) ఉద్యోగాల విషయంలో దగా పడి, మోసపోయిన బాధితులను ఆదుకోవడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికార పార్టీకి అండగా నిలిచిన అఖిల పక్షం పూర్తిగా వైఫల్యం చెందిందని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ విమర్శించింది. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు పూర్తిగా ఈ కుంభకోణంలో ఉన్నప్పటికినీ వారి వద్ద నుంచి డబ్బులు ఇప్పించడంలో అఖిల పక్షం సరైన పాత్ర పోషించలేదని ఆ పార్టీ పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి దాముక లచ్చన్న అన్నారు. కోట్ల రూపాయల కుంభ కోణం జరిగినప్పటికినీ, మోసపోయిన బాధితులు ఆత్మహత్యలు చేసుకుంటున్నప్పటికినీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంత వరకు స్పందించలేదని, అధికార పార్టీ నేతలను, ప్రజాప్రతినిధులను కాపాడటానికే రాష్ట్ర ప్రభుత్వం ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవడం లేదని, సబ్ కాంట్రాక్టర్లుగా ఉన్న మోహన్ గౌడ్, గుండు రాజులను విభజించి మోసపోయిన బాధితులకు కూడా పూర్తి స్థాయిలో డబ్బులు ఇచ్చే అవకాశం లేకుండా కేవలం నామమాత్రపు డబ్బులు చెల్లించి చేతులు దులుపుకునేలా అఖిల పక్షం వ్యవహరించడం సరి అయినది కాదు అని వారు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పర్యవేక్షణలో గానీ, లేబర్ అధికారుల సమక్షంలో గానీ, మేధావుల సమక్షంలో గాని బాధితులకు పూర్తి స్థాయిలో డబ్బులు చెల్లించాలి కానీ అఖిల పక్షం ఆ పని చేయకుండా వారికి వారే లెక్కలు వేసుకొని, సబ్ కాంట్రాక్టర్లు చెప్పిన విషయాలను మాత్రమే పరిగణలోకి తీసుకొని ఒక్కో బాధితునికి 25శాతం నుంచి 50శాతం మాత్రమే చెల్లించే విధంగా ఆలోచన చేయడం బాధితులకు నష్టం చేయడమే అవుతుందని అన్నారు. పని ప్రారంభించామంటూ, సమస్యకు దారి చూపించామంటూ, అంత వరకే మా బాధ్యత అంటూ చెప్తున్న అఖిల పక్షం నాయకులు ఇప్పటి వరకు ఎంత మంది బాధితులకు ఎంత సొమ్ము చెల్లించారు అనేది అఖిల పక్షం నేతలు బహిరంగ పరచలేదు. ఇప్పటి వరకు అఖిల పక్షం చేసిన పని కేవలం లెక్కలు, పత్రాలు, కాగితాలకే పరిమితమైన పరిస్థితి బాధితులకు పూర్తిస్థాయిలో డబ్బులు ఇప్పించే బాధ్యత పాత్ర పోషించకుండా బాధితులకు నష్టం చేసే అటువంటి విధంగా వాయిదాల పద్ధతి అంటూ ముందుకు సాగడం ఏ విధంగా సరైంది అఖిల పక్షం నేతలు సమాధానం ఇవ్వాలని వారు అన్నారు. పూర్తి స్థాయిలో డబ్బులు చెల్లించకపోవడం, మోసపోయిన బాధితులందరికీ డబ్బులు చెల్లించకపోవడం, మాకు అందరూ దళారులు డబ్బులు ఇవ్వలేదు కనుక మేము ఇవ్వలేకపోయాం అనడం సరి కాదని, ఏ విధంగా అయితే దళారుల నుంచి డబ్బులు వసూలు చేయగలమో ఆ విధంగా పోరాట రూపకల్పన చేయాలని అన్నారు. అంతేకానీ పోరాటం చేయకుండా కేవలం లాబీయింగ్ ఒత్తిడి ద్వారా సమస్య పరిష్కారం అవుతుందని అనుకుంటే పొరపాటే అవుతుందని, అఖిల పక్షం నేతలు ఇప్పటికైనా వాస్తవాలను బాధితులకు డబ్బులు వస్తాయో ఆ మార్గాన్ని చూపెట్టాలని, అంతేకానీ దారి చూపెట్టామంటూ, పని పూర్తయిందంటూ తప్పించుకోవడం అఖిల పక్షం నేతలకు సరికాదని అభిప్రాయ పడ్డారు. బాధితులంతా మనో ధైర్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా అంతిమంగా పోరాటమే మార్గంగా ముందుకు సాగాలని, మీ వెంట విప్లవ శక్తులుగా సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని తెలియజేస్తున్నామని వారు బాధితులకు భరోసా ఇచ్చారు.

## ఛలో చండూర్

# మునుగోడులో సిఎం కేసీఆర్ భారీ బహిరంగ సభ



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ బహిరంగ సభ మునుగోడు నియోజకవర్గం చండూర్‌లోని బంగారిగడ్డ వద్ద ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు జరిగే సిఎం కేసీఆర్ బహిరంగ సభకు చౌటుప్పల్ మున్సిపల్ 9,10 వార్డుల నుండి స్వచ్ఛందంగా బయలు దేరిన ప్రజలు కార్యకర్తల బస్‌లని జెండా ఊపి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ప్రారంభించారు. అంతకుముందు బస్సులలో ప్రజలకు కార్ గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను కోరుతూ, బ్యాలెట్ నమూనాను ప్రజలకు చూపించారు.



# రెడ్ బకెట్‌ను మూసింది ఎవరు

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** సిరిసిల్ల పట్టణంలో షాపింగ్ మాల్స్, హోటళ్ళు, రెస్టారెంట్లు, హాస్పిటల్స్, దుకాణాలు, టి సెంటర్లు, సిరిసిల్ల ప్రధాన రహదారి వెంబడి వెలిశాయి. వీటన్నిటికి పార్కింగ్‌లు లేకున్నాయి. వీటిలో కొన్నింటికే పార్కింగ్‌లు ఉన్న రహదారుల వెంటే పార్కింగ్ చేస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే 10 రోజుల క్రితం ప్రారంభించిన "రెడ్ బకెట్" బిర్యానీ సెంటర్‌ను ప్రారంభించారు. 4 రోజులు నడిచిన తర్వాత బిర్యానీ సెంటర్‌ను మూసివేశారు. ఇదేంటని తెలుసుకోగా పార్కింగ్ లేదని మున్సిపల్ అధికారులు బంద్ చేయించినట్లు తెలిసింది. సిరిసిల్ల పట్టణంలో కార్గిల్ లేక్ నుంచి కొత్త చెరువు వరకు అంబేద్కర్ చౌరస్తా నుండి కొండా లక్ష్మణ్ బాపూజీ చౌరస్తా వరకు రోడ్డు వెంబడి ఉన్న దుకాణాలకు పార్కింగ్ ఎక్కడ చూసినా కనిపించదు. కానీ ఈ బిర్యానీ సెంటర్‌కు మాత్రమే పార్కింగ్ తప్పనిసరి అని మున్సిపల్ అధికారులు బంద్ చేయించడం వెనుక ఎవరిపాత్ర ఎంత..? ఉందో.. ఎవరు ఫిర్యాదు చేశారో... తెలియాల్సి ఉంది. అధికారులే పార్కింగ్ లేదని బంద్ చేయించారా... ప్రజా ప్రతినిధుల ఒత్తిడి మేరకు బిర్యాని సెంటర్ బంద్ చేయించారా...! అనేది ప్రజల్లో తేలని సమస్యగా ఉంది. బంద్ చేయించిన నాలుగు రోజుల తర్వాత బిర్యాని సెంటర్ ఆదివారం తెరిచారు. ప్రస్తుత పరిస్థితుల్లో కూడా పార్కింగ్ లేకుండానే ఉంది. ఇప్పుడు ఎందుకు తెరిచారు అనేది తెలియాల్సి ఉంది. అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రస్తుతం పార్కింగ్ అవసరం లేదా... అందాల్సినవి.. అందాయా...? అనేది ప్రజల్లో సందేహం నెలకొంది.

